# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

26.9.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 101 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## దేశ రక్షణ రక్షణరంగ మరింత బలోపేతం

బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ

ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన 04

# ముంచుకొస్తున్న వాయుగుండం

తెలంగాణకు భారీ నుంచి అతిభారీ వర్షాలు

- 29 వరకు నాలుగు రోజుల పాటు వానలు
- బంగాళఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక
- గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షం
- ములుగు జిల్లాలో ఎడతెరిపిలేని వాన

తెలంగాణలో భారీ వర్షాల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆల్పా పీడనం వల్ల ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. 29వ తేదీ వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.



02



## అంగన్‌వాడీలకు దసరా సెలవులు 02

తొలిసారి 8 రోజుల పాటు మంజూరు

# కలెక్టర్లు బీఅలర్ట్

- ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించండి
- ముంపు బాధితులను ముందే రెస్క్యూ చేయండి
- భారీ వర్ష సూచనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 :** తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు.

మిగతా 2 లో



## గ్రూప్-1 విజేతలకు రేపు ఆర్డర్లు

- 563 మందికి నియామకపత్రాలు
- అందించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- సీఎస్ రామకృష్ణారావు వెల్లడి



.. వివరాలు 2లో

## ముగ్గురు బాలికలపై లైంగికదాడి

- ప్రేమ పేరుతో పరిచయం లేని యువకుల నయవంచన
- అల్వాల్ నుంచి యాదగిరిగుట్టకు తీసుకెళ్లి దారుణం
- చివరకు పోక్సో కింద జైలుకు



.. వివరాలు 2లో



# నేటి నుంచే మద్యం టెండర్లు

- లిక్కర్ షాపులకు దరఖాస్తులు
- ఒక్కో అప్లికేషన్‌కు రూ.3లక్షల రుసుం
- అక్టోబర్18 వరకు అవకాశం
- మార్గదర్శకాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ

తెలంగాణలో కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. నేటి(శుక్రవారం) నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న డ్రా పద్ధతిలో మద్యం షాపులు కేటాయించనున్నారు. కొత్త షాపులకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గతంలో టెండర్ ఫీజు 2 లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. అలాగే ఫీజు మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించారు. 03

## స్మితాసబర్వాల్‌కు ఊరట

ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం 02



# దేశాభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర కీలకం



- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

03

## దేవాదాయ భూములను రక్షించండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరిన మంత్రి కొండా సురేఖ



దేవాదాయ శాఖ భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా సాయం చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు.

.. వివరాలు 2లో



03

## ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

అంగన్‌వాడీ పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు : హరీశ్‌రావు

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...


# ముంచుకొస్తున్న వాయుగుండం

**29 వరకు నాలుగు రోజుల పాటు వానలు**

**బంగాళఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

**గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షం**

**ములుగు జిల్లాలో ఎడతెరిపిలేని వాన**



**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## అంగన్‌వాడీలకు దసరా సెలవులు




**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు ఎనిమిది రోజుల పాటు దసరా సెలవులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీల చరిత్రలో తొలిసారిగా దసరా సెలవులు ఇవ్వడం ఇదే ప్రథమం. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు చేయాలని ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి.అన్నపూర్ణ, ఇతర ప్రతినిధుల బృందం మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి ఇటీవల విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క సెలవులు మంజూరు చేయించారు. ఈ మేరకు 27 నుంచి అక్టోబర్ 4 వరకు దసరా సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టేక్ హోమ్ రేషన్ విధానంలో లబ్ధిదారులకు యధావిధిగా పోషకాహారాన్ని అందజేయాలని సూచించారు. అంగన్‌వాడీలకు సెలవులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కృతజ్ఞతలు తెలిపారు. 8 రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలు మూసి ఉండనున్నాయి.

## స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

**ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఘోష్ కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దు.. స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు. ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం-1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హోదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అ న్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేరొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** సరోగసి పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించింది. హైదరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు ఫైల్ చేసింది. సంతానం లేని దంపతుల నుంచి సరోగసి పేరుతో డాక్టర్ నమత్ర భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమత్ర.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

## భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు ప్రభుత్వం గుర్తింపు

**708 మంది ఎఫ్‌టీఎస్‌లను కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్పు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రూప్-1 విజేతలకు రేపు ఆర్డర్లు

**563 మందికి నియామకపత్రాలు • అందించనున్న సీఎం • సీఎస్ వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపికైన 563 మంది అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందిస్తారని సీఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు సీఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూములను రక్షించండి

**హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరిన మంత్రి సురేఖ**

**హైదరాబాద్,సెప్టెంబర్25 :** దేవాదాయ శాఖ భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా సాయం చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని మంత్రి చాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్దరణ విజయంతంగా పూర్తి చేసినందుకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న దేవాదాయ శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా ముఖ్యమంత్రి అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్ వివరణ ఇచ్చారు. అందుకోసం ప్రభుత్వ పరంగా శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని అన్నారు. కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని కోరారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను రంగనాథ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.



## కలెక్టర్లు బీ అలర్ట్

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ-÷-న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చిరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి వర్షాలపై స్పందించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ముగ్గురు బాలికలపై లైంగికదాడి

**ప్రేమ పేరుతో పరిచయం లేని యువకుల నయవంచన**

**అల్వాల్ నుంచి యాదగిరిగుట్టకు తీసుకెళ్లి దారుణం**

**చివరకు పోక్సో కింద జైలుకు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** హైదరాబాద్‌లో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. ప్రేమ పేరుతో ముగ్గురు బాలికలకు మాయమాటలు చెప్పి యాదగిరిగుట్టకు తీసుకెళ్లి అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అల్వాల్‌కు చెందిన 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు, పాఠశాలలో బతుకమ్మ వేడుకలున్నాయని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లారు. అయితే సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో బాలికలు తార్నాక ప్రాంతంలో తిరుగుతుండగా, అక్కడే ముగ్గురు యువకులు వారిని ప్రేమిస్తున్నామని నమ్మించారు. నిందితులు జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు (19), ఒక షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ (22), అలాగే పెట్రోల్ బంక్ ఉద్యోగి నీరజ్ (21)గా పోలీసులు గుర్తించారు. వీరు ముగ్గురు బాలికలను తన మాటలతో నమ్మబలికి, యాదగిరిగుట్టకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. తరువాత సాయంత్రం తార్నాకకు తిరిగి వచ్చిన బాలికలు తీవ్ర షాక్‌లో ఏడుస్తూ తమ తల్లిదండ్రులకు వివరాలు తెలియజేశారు. వెంటనే తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు బాలికలకు కౌన్సెలింగ్ నిర్వహించి, అత్యాచారం జరిగినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం మధు, వంశీ, నీరజ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మైనర్ బాలికలపై ఇటువంటి ఘటనలు పెరుగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల కఠిన చర్యలతోనే ఇలాంటి దారుణాలకు అడ్డుకట్ట పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 కరీంనగర్



# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టుల కోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

## అంగన్‌వాడీ పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు : హరీశ్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** అనేక అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు. మహాలక్ష్మి పేరిట మీరు అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారు. మీ మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరెస్టులు చేసిన అంగన్ వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్25 :** బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.





# నేటి నుంచే మద్యం టెండర్లు

**లిక్కర్ షాపులకు దరఖాస్తులు ● ఒక్కో అప్లికేషన్‌కు రూ.3లక్షల రుసుం**

**అక్టోబర్18 వరకు అవకాశం ● మార్గదర్శకాలు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# స్వదేశీ వస్త్రాలనే వాడండి : ఎంపీ లక్ష్మణ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** దేశం అన్ని రంగాల్లో మరింతగా రాణించాలంటే స్వదేశీ వస్త్రాలనే ఉపయోగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. దిన్ దయాళ్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా లక్ష్మణ్ నివాళులర్పించారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలు తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పుకొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకూడదని స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపు ఇచ్చారన్నారు. అక్టోబర్ 2న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశాన్ని అభివృద్ధిలో 4వ స్థానానికి మోదీ తీసుకువచ్చారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ తగ్గించారని.. గొప్ప సంస్కరణ తీసుకువచ్చారని కొనియాడారు. అమెరికా లాంటి దేశాలు టారిఫ్ పేరిట ఇబ్బందులు పెడుతున్నా.. దేశంలో అనేక స్టార్టప్ సంస్థలు తీసుకువస్తున్నారని అన్నారు. సేవ పక్వడలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2047 వరకు దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వదేశీ వస్త్రాలు ఉపయోగించాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

## నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# కొంపెల్లి వెంకట్‌గౌడ్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** తెలంగాణ సామాజిక చారిత్రక సాహితీవేత్త, ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మరణం సాహితి లోకానికి ఎంతో తీరని లోటని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆయన సంతాపం ప్రకటించారు. ప్రొఫెసర్ జయశంకర్ గారితో సంభాషణ, వొడువని ముచ్చట, పుస్తకం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన రాజకీయ భావజాలాన్ని వ్యాప్తిచేసిన ఉద్యమ రచయిత కొంపెల్లి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను రికార్డుచేసి వెలుగులోకి తెచ్చి, బీసీల రాజకీయ చైతన్యం కోసం పాటుపడిన ఘనత కొంపెల్లిదేనని.. వారితో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణవాదిగా, బహుజన వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ పలు రచనలు చేసిన వెంకట్ గౌడ్ అకాల మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సంపాదకీయం



# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందాలన్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చల్లారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులాడుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# దేశ రక్షణ రక్షణరంగ మరింత బలోపేతం

- బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయాకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

# హైడ్రోజనే భవిష్యత్తు ఇంధనం

## కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరీ




**పాట్నా: సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ):** హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హెలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి 4, 2023న రూ.19,744 కోట్ల వ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది.

# నిరుద్యోగ యువత ర్యాలీ




**ఖమ్మం,సెప్టెంబర్25 :** జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత కదం తొక్కారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఖమ్మం వీధులు నిరుద్యోగుల నినాదాలతో మార్మోగిపోయాయి. ఖమ్మం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొన్న మానుకోటలో, ఈ రోజు ఖమ్మంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కిన తీరు చూస్తుంటే రేవంత్ రెడ్డి ఉద్యోగం త్వరలో ఊడిపోవడం ఖాయమనిపించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీ జరిగిందని దేశమంతా ప్రచారం చేస్తున్నారు. కానీ, అసలైన ఓట్ చోరీ తెలంగాణలో జరిగింది అదే నిరుద్యోగు యువత ఓట్ల చోరీ అని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 10 ఏళ్లు అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారం పోతుందేమో అన్న భయంతో నోటికొచ్చిన హామీ ఇచ్చింది. కానీ, తమకు ఉద్యోగాలు రాగానే నిరుద్యోగులను మరిచిపోయారు. ఎన్నికల్లో ప్రచార సామగ్రిని ఎలా వాడుకొని వదిలేస్తారో అలాగే నిరుద్యోగులను సైతం ప్రచారానికి బస్సు యాత్రలకు వాడుకొని వదిలేశారు. గ్రూప్ -1 ఉద్యోగాల రూపంలో తెలంగాణ ఉద్యోగాల చోరీ కూడా బట్టబయలు అయింది. ఇప్పుడు ఆ ఓట్ల చోరీని కప్పిపుచ్చుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిరుద్యోగులను ఓడించడానికి లాయర్లకు కోట్లు- ఖర్చు చేస్తుంది అని రాకేశ్ రెడ్డి ఆరోపించారు.

# మాజీ సీఎం కుమారుడి అరెస్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ కొడుకు చైతన్య బఘేల్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో అంటి కరప్షన్ బ్యూరో , ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ సెప్టెంబర్ 24, బుధవారం చైతన్యతో పాటు మరో వ్యక్తి దీపెన్ చావ్డాను కూడా అదుపులోకి తీసుకున్నాయి. ఇద్దరినీ ప్రత్యేక ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కోర్టులో హాజరుపరిచారు, అక్టోబర్ 6 వరకు వారిని ఏసీబీ/ఈఓడబ్ల్యూ కస్టడీకి అప్పగించారు. 2019 నుంచి 2022 వరకు భూపేశ్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్ విలువ దాదాపు 2,500 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకారం, చైతన్య బఘేల్ ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించారు. ఈ కుంభకోణంలో సుమారు 1,000 కోట్ల రూపాయల అక్రమ ఆదాయాన్ని చైతన్య నిర్వహించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. అక్రమ నిధులను దాచడానికి, బదిలీ చేయడానికి ఇతర సభ్యులతో కలిసి కుట్ర పన్నినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్‌లో మద్యం అమ్మకాల నుంచి కమీషన్లు, చట్టవిరుద్ధమైన మద్యం అమ్మకాల ఆదాయం, రాష్ట్రంలో లాభదాయకమైన మద్యం వ్యాపారాన్ని నియంత్రించేందుకు డిస్టిలర్లతో కుమ్మక్కై లంచాలు తీసుకోవడం వంటివి ఉన్నాయి. చైతన్య బఘేల్ తరపు న్యాయవాది ఫైసల్ రిజ్వీ ఈ అరెస్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. చైతన్యపై ఎలాంటి ఆధారాలు లేకుండానే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఏసీబీ/ఈఓడబ్ల్యూ దాఖలు చేసిన ప్రధాన చార్జ్‌షీట్ ఆ తర్వాత సమర్పించిన అనుబంధ చార్జ్‌షీట్‌లలో చైతన్య పేరు నిందితుడిగా లేదని ఆయన స్పష్టం చేశారు. 45 మంది నిందితుల్లో 29 మందిని ఎప్పుడూ అరెస్ట్ చేయలేదని, ఎందుకు చైతన్యను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు. మరో నిందితుడు లక్ష్మీ నారాయణ్ బన్సాల్ ఇచ్చిన వాంగ్మూలంలోనే చైతన్య పేరు వచ్చిందని రిజ్వీ తెలిపారు

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున




**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టును టాలీవుడ్ ప్రముఖ నటుడు, హీరో అక్కినేని నాగార్జున ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా.. తన ఫోటోతోపాటు తన పేరును వాడుకోకుండ నిషేధం విధించాలంటూ ఢిల్లీ హైకోర్టులో హీరో నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ తేజస్ కారియా విచారించారు. పర్సనాల్టీ రైట్స్ కోసం గతంలో బాలీవుడ్ హీరోహీరోయిన్లు అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్ తదితరులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీనటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దంటూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హీరో నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

# సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఈడీ విచారణ

## విచారణకు హాజరైన నటుడు జగపతిబాబు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** నటుడు జగపతిబాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. జగపతి బాబుని నాలుగు గంటలపాటు- ఈడీ అధికారులు విచారించినట్లు- సమాచారం. సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఆయన్ను ఈడీ విచారణకు పిలిచింది. సాహితీ తరఫున పలు ప్రకటనలో నటించిన జగపతిబాబుకు, సాహితీ కంపెనీకి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణల మధ్య ఈడీ విచారించింది. సాహితీ లక్ష్మినారాయణ కంపెనీ అకౌంట్‌లో నుంచి జగపతిబాబుకు నగదు బదిలీ అయినట్లు- గుర్తించినట్లు- అధికారులు తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ అయినందున ఆయన్ని పిలిచి విచారించినట్లు- వెల్లడించారు. జగపతిబాబుకు సాహితి నుంచి వచ్చిన డబ్బులకు సంబంధించి సమాచారం తెలుసు కున్నామని అధికారులు స్పష్టం చేశారు. సాహితీ ఇన్ఫ్రా, ప్రీ లాంచింగ్ పేరుతో అపార్ట్‌మెంట్లు-, విల్లాల నిర్మాణం పేరిట కొనుగోలుదారుల నుంచి రూ.248.27కోట్ల మేర వసూలు చేసి, నిర్మాణాలు చేపట్టకుండా మోసానికి పాల్పడిందని ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు సాహితీపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు చేసింది. సాహితీ నిర్వాహకులు రూ.126కోట్లు- కొనుగోలు దారుల నుంచి వసూలు చేసినట్టు- ఈడీ అధికారులు గుర్తించారు. ఆ డబ్బులతో పలు ఆస్తులను కొనుగోలు చేసినట్లు- చెప్పారు. ఈ మేరకు అధికారులు ఆస్తులను గుర్తించి జప్తు చేశారు. సాహితీ కేసులో మరింత లోతైన విచారణలో భారీఎత్తున స్కామ్ జరిగినట్లు- అధికారులు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే సాహితీ ఇన్ఫ్రాకు ప్రకటనలు చేసిన నటినటు-లను ఈడీ విచారిస్తోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | కరీంనగర్




# గుమ్మడికాయ.. ఎన్నో పోషకాలు..!

భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి గుమ్మడికాయలను ఆహారంగా తింటున్నారు. వీటితో స్వీట్లు లేదా కూరలు చేస్తుంటారు. గుమ్మడికాయ ఎంతో రుచిగా ఉంటుంది. గుమ్మడికాయ, బెల్లం కలిపి చేసే కూరను చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే ఆయుర్వేద ప్రకారం గుమ్మడికాయ మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. గుమ్మడికాయను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇందులో అనేక విటమిన్లు, మినరల్స్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనకు వచ్చే అనేక వ్యాధులను నయం చేస్తాయి. గుమ్మడికాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**కంటి ఆరోగ్యానికి..**

గుమ్మడికాయల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఇవి చూడచక్కని నారింజ రంగులో ఉంటాయి. బీటా కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రేచీకటి సమస్య తగ్గుతుంది. గుమ్మడికాయల్లో లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. దీని వల్ల వృద్ధాప్యంలోనూ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. గుమ్మడికాయల్లో విటమిన్ సి, ఎ అధికంగా ఉండడం వల్ల మన శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. శరీరంలో తెల్ల రక్త కణాలు, యాంటీ బాడీలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. జీర్ణాశయం, పేగుల గోడలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో సూక్ష్మ క్రిముల నుంచి రక్షణ లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

గుమ్మడికాయల్లో ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లుఅధికంగా ఉండడం వల్ల ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయల్లో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. పొటాషియం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్ల వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు. గుమ్మడికాయల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ రెండింటి కాంబినేషన్ వల్ల గుమ్మడికాయలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. గుమ్మడికాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. దీని వల్ల సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షణ లభిస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

**షుగర్ లెవల్స్ ఉన్నవారికి..**

గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గుమ్మడికాయల్లో అధికంగా ఉండే ఫైబర్ మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇక ఒక కప్పు ఉడకబెట్టిన గుమ్మడికాయలను తినడం వల్ల సుమారుగా 49 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 2 గ్రాముల ప్రోటీన్లు, 0.2 గ్రాముల కొవ్వులు లభిస్తాయి. గుమ్మడికాయలను తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ ఎ లో దాదాపుగా 200 శాతం వరకు అధికంగా లభిస్తుంది. విటమిన్ సి, పొటాషియం, విటమిన్ కె, ఐరన్, మెగ్నిషియం, ఫోలేట్, ఇతర బి విటమిన్లను కూడా మనం గుమ్మడికాయలతో పొందవచ్చు. దీని వల్ల పోషకాహార లోపం తగ్గుతుంది. ఇలా గుమ్మడికాయలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



## ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా..?

# హార్ట్ ఎటాక్ ఉన్నట్లే!



ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే వయో భారం వల్ల హార్ట్ ఎటాక్‌లు, ఇతర గుండె జబ్బులు వచ్చేవి. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారు. అందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యస్తమైన జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, వేళకు భోజనం చేయకపోవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం, నూనె పదార్థాలు, ఇతర జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, శారీరక శ్రమ చేయకపోవడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, నిద్ర సరిగ్గా పోకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి హార్ట్ ఎటాక్స్ వస్తున్నాయి. అయితే హార్ట్ ఎటాక్ అనేది వాస్తవానికి ఒక మెడికల్ ఎమర్జెన్సీ. అందువల్ల ఇది వస్తేనే గానీ దీని లక్షణాలు ఎవరికీ తెలియవు. అయితే కొందరికి హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజులు, నెలలు లేదా కొన్ని గంటల ముందు కూడా పలు లక్షణాలు, సంకేతాలు కనిపిస్తాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఛాతిలో తీవ్రమైన నొప్పి..**

హార్ట్ ఎటాక్ వచ్చే ముందు స్త్రీ, పురుషుల్లో లక్షణాలు ఒకే విధంగా ఉంటాయి. ఇవి లింగాన్ని బట్టి మారవు. కానీ వ్యక్తులను బట్టి మారుతాయి. కొన్ని లక్షణాలు కొందరిలో కనిపించకపోవచ్చు. కానీ కొన్ని లక్షణాలు మాత్రం అందరిలోనూ కామన్ గా కనిపిస్తాయి. అవేమిటంటే.. తీవ్రమైన ఆందోళన చెందడం, భారంగా ఉన్నట్లు అనిపించడం, ఛాతిపై బరువు పెట్టినట్లు అనిపించడం, ఛాతిలో తీవ్రమైన మంట లేదా నొప్పిగా ఉండడం వంటి లక్షణాలు తరచూ కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు. అలాగే హార్ట్ వచ్చిన వారికి లేదా రాబోతున్న వారికి తరచూ శరీరంలోని పలు భాగాల్లో నొప్పిగా ఉంటుంది. ముఖ్యంగా ఎడమ భుజం, మెడ, ఎడమ చేయి, వెన్నులో నడి మధ్యలో లేదా ఎడమ వైపు, ఎడమ దవడ, పొట్ట పై భాగంలో ఎడమ వైపు తరచూ నొప్పిగా ఉంటుంది. కొందరికి సూదుల్తో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. ఇవన్నీ హార్ట్ ఎటాక్ కు సూచనలుగా భావించాలి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

**తీవ్రమైన అలసట..**

హార్ట్ ఎటాక్ రాబోయే సమయంలో శ్వాస తీసుకోవడం తీవ్రంగా కష్టంగా మారుతుంది. ఛాతిలో పొడిచినట్లు నొప్పిగా కూడా అనిపిస్తుంది. ఒళ్లంతా చెమటలు పడుతుంటాయి. ఎంతలా అంటే చల్లని వాతావరణంలో ఫ్యాన్ లేదా ఏసీ కింద ఉన్నా సరే చెమటలు వస్తుంటాయి. ఇది హార్ట్ ఎటాక్‌కు కచ్చితంగా సూచనే అని గ్రహించాలి. అలాగే తరచూ వికారంగా, వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. తలతిరిగినట్లు కూడా ఉంటుంది. తీవ్రంగా అలసటగా అనిపిస్తుంది. కొద్దిగా శారీరక శ్రమ చేసినా లేదా చిన్నపాటి నడక లేదా వ్యాయామం చేసినా, కొన్ని మెట్లు ఎక్కినా తీవ్రంగా అలసిపోయినట్లు ఫీలవుతారు. వీటన్నింటినీ హార్ట్ ఎటాక్‌కు సూచనలుగా భావించాల్సి ఉంటుంది.

**సైలెంట్ హార్ట్ ఎటాక్..**

ఇక కొందరిలో హార్ట్ ఎటాక్ సైలెంట్ కిల్లర్‌లా వస్తుంది. అంటే ఇది వచ్చే ముందు అసలు ఎలాంటి లక్షణాలు కనిపించవు. హఠాత్తుగా గుండె పోటు సంభవించి ఉన్న చోటనే కుప్పకూలిపోతారు. ఇలాంటి సందర్భాల్లో బతికే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. దీన్నే సైలెంట్ హార్ట్ ఎటాక్ అని కూడా అంటారు. కొన్ని రకాల వ్యాధులు ఉన్నవారికి ఇలా సైలెంట్ హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. డయాబెటిస్, హైబీపీ, అధికంగా కొలెస్ట్రాల్ ఉండడం వంటి వ్యాధులు ఉన్నవారికి సైలెంట్ హార్ట్ ఎటాక్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. అలాగే కొందరు మితిమీరిన వ్యాయామం లేదా జిమ్ చేస్తారు. కొందరు పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యాల్లో తీవ్రంగా డ్యాన్స్ చేస్తుంటారు. ఇక కొందరు తీవ్రమైన ఒత్తిడిలోనూ ఉంటారు. ఇలాంటి వారందరికీ సైలెంట్ హార్ట్ ఎటాక్ ముప్పు పొంచి ఉంటుంది. కనుక వీరు ఇంకా ఎక్కువ జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. హార్ట్ ఎటాక్ సంకేతాలను ముందుగానే గుర్తించడం లేదా హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు రోగిని వీలైనంత త్వరగా హాస్పిటల్‌కు తరలించడం వంటివి చేస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు.

# డెంగ్యూతో బాధపడుతున్నారా?

## ఈ డైట్ ప్లాన్ మీ కోసం.!





డెంగ్యూ అనేది డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే, దోమకాటు ద్వారా వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. దీని లక్షణాలు అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, చర్మపు దద్దుర్లు వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాలలో, వ్యాధి తీవ్రంగా మారి రక్తస్రావం, అవయవాల వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీయవచ్చు. డెంగ్యూకు నిర్దిష్ట చికిత్స లేదు, కాబట్టి లక్షణాల ఉపశమనానికి విశ్రాంతి తీసుకోవడం, ద్రవాలు ఎక్కువగా తీసుకోవడం, వైద్యుల సలహా మేరకు మందులు వాడటం ముఖ్యం. అంతేకాకుండా, ఈ సమయంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

**ఏం తినాలి?**

డెంగ్యూ రోగులు ముందుగా హైడ్రేటెడ్‌గా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లు, గోరువెచ్చని నీరు, తాజా పండ్ల రసం, హెర్బల్ టీ తాగాలని చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసం ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. నారింజ, కివీస్, జామ, స్ట్రాబెర్రీ వంటి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి సహాయపడతాయి. జీర్ణవ్యవస్థపై ఎక్కువ ఒత్తిడి పడకుండా ఉండటానికి గంజి, కిచిడి, కూరగాయల సూప్ వంటి తేలికపాటి భోజనం తినండి. ఆకుకూరలలో ఇనుము పుష్కలంగా ఉంటుంది. డెంగ్యూ సమయంలో కారంగా, ప్యాక్ చేసిన ఆహారాలను నివారించండి, ఎందుకంటే ఇవి శరీరాన్ని బలహీనపరుస్తాయి. తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

# డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్‌ను తినవచ్చా..?

## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



సాధారణ మొక్కజొన్న మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తుంది. కానీ స్వీట్ కార్న్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. స్వీట్ కార్న్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. దీన్ని ఎక్కువగా ఉడకబెట్టి తింటారు. అందులో కాస్త ఉప్పు, కారం చల్లి తింటే వచ్చే మజాయే వేరుగా ఉంటుంది. కొందరు స్వీట్ కార్న్ గింజల్లో కాస్త నెయ్యి కలిపి కూడా తింటారు. ఇది కూడా ఎంతో టేస్టీగా ఉంటుంది. అయితే స్వీట్ కార్న్‌ను తినడం వల్ల మనకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి..? ఇందులో ఏయే పోషకాలు ఉంటాయి..? స్వీట్ కార్న్‌ను రోజూ తింటే ఎంత మెంత్తంలో తినాలి..? వంటి సందేహాలు చాలా మందికి వస్తుంటాయి. ఇక వీటిని నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. స్వీట్ కార్న్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

స్వీట్ కార్న్ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అంటే దీన్ని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. స్వీట్ కార్న్‌లో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి రెటీనాను సంరక్షిస్తాయి. డిజిటల్ తెరల నుంచి వెలువడే నీలి రంగు కిరణాల బారి నుంచి కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. స్వీట్ కార్న్‌లోని పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. స్వీట్ కార్న్‌లో ఫెరులిక్ యాసిడ్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి.

**డయాబెటిస్ ఉంటే..?**

స్వీట్ కార్న్ అంటే సహజంగానే చాలా మంది తియ్యగా ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే డయాబెటిస్ ఉన్నవారు సైతం స్వీట్ కార్న్‌ను తినవచ్చు. ఇందులో ఉండే ఫైబర్ వల్ల ఆహారంలోని పిండి పదార్థాలు త్వరగా గ్లూకోజ్ గా మారకుండా ఉంటాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సైతం స్వీట్ కార్న్‌ను ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్ ను మోతాదులోనే తినాల్సి ఉంటుంది. ఇక ఆరోగ్యవంతులు స్వీట్ కార్న్‌ను రోజుకు ఒక కప్పు మోతాదులో తినవచ్చు. స్వీట్ కార్న్ గింజలను తీసి ఉడకబెట్టి కాస్త ఉప్పు, కారం చల్లి తినవచ్చు. మిరియాల పొడి చల్లి తింటే ఇంకా ఎంతో మేలు జరుగుతుంది. మీరు తినే సలాడ్స్‌లో ఈ గింజలను కలిపి కూడా తినవచ్చు. సూప్‌లలోనూ వేసి తీసుకోవచ్చు.

**పోషకాలు అధికం..**

ఒక మీడియం సైజ్ స్వీట్ కార్న్ దాదాపుగా 90 గ్రాముల గింజలను కలిగి ఉంటుంది. వీటిని పూర్తిగా తింటే 90 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 19 గ్రాములు, ఫైబర్ 2 గ్రాములు, చక్కెరలు 6 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు, కొవ్వులు 1 గ్రాము ఉంటాయి. స్వీట్ కార్న్‌ను తింటే మనకు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఒక స్వీట్ కార్న్‌ను పూర్తిగా తినడం వల్ల మనకు రోజుకు కావల్సిన విటమిన్ సి లో 7 మిల్లీగ్రాముల వరకు పొందవచ్చు. అలాగే పొటాషియం 243 మిల్లీగ్రాములు లభిస్తుంది. మెగ్నిషియం 33 మిల్లీగ్రాములు, విటమిన్ బి9 కూడా లభిస్తుంది. విటమిన్ బి9 వల్ల గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుంది. శిశువు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. ఇలా స్వీట్ కార్న్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కూష్మాండ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.
- నేటి సాక్షి, వేములవాడ

# వాగేశ్వరిలో బతుకమ్మ సంబరం

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాల ఆవరణలో జరిగిన వేడుకలకు చైర్మన్ గంద్ర శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వేడుకలను ప్రారంభించి, మాట్లాడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కళాశాలలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల నడుమ బతుకమ్మ ఆడి పాడారు. బతుకమ్మను అందంగా పేర్చిన మొదటి మూడింటికి బహుమతులను అందజేశారు.




## బ్రాండెడ్ పేరుతో పీడీఎస్ బియ్యం విక్రయం

**ఆదిలాబాద్:** బ్రాండెడ్ రైస్ సంచుల్లో పీడీఎస్ రైస్ నింపుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఘటనలో పట్టణంలోని శివాజీ చౌక్ ప్రాంతంలోని ఆంధ్ర కిరాణ యజమాని షేక్ అయ్యుబ్‌ను అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ వన్‌టౌన్ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతను ఇదివరకే ఆదిలాబాద్ పట్టణంలో పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పేర్కొన్నారు. రాయితీ బియ్యం సంచుల్లో నింపి బ్రాండెడ్ పేరుతో అమాయక ప్రజలకు అమ్ముతూ పట్టుబడడం జరిగిందని అన్నారు. ఇతని వద్దనుంచి 6 క్వింటాళ్ల రాయితీ బియ్యంతో పాటు ఒక ఆటోను సీజ్ చేసినట్లు వివరించారు. తరచూ నేరాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో ఇతని దుకాణాన్ని జప్తు చేయడం కోసం ఆదిలాబాద్ ఆర్డీఓకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.



## శ్రీ చైతన్యలో ముందస్తు బతుకమ్మ

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాలల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి వెలిగించి, బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.



## మానకొండూర్ ఇన్‌చార్జిగా జంపన్న

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 8వ డివిజన్ కు చెందిన తాటిపల్లి జంపన్నను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ గా నియమిస్తూ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు నియమించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని జంపన్న అందుకున్నారు. ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్నకు కృతజ్ఞతలు తెలిపారు. బోనగిరి తిరుపతి, పొట్టాల శివ కుమార్, కొరివి అరుణ్ కుమార్, సముద్రాల లక్ష్మణ్, కనకం విద్యాసాగర్, భీమ్ ఆర్మీ చీఫ్ శ్రీనివాస్ రావణ్, రెడ్డిగాని రాజు తదితరులు ఉన్నారు.



## ఘనంగా దీన్‌దయాల్‌జయంతి

**నేటి సాక్షి, సిరిసిల్ల :** బీజేపీ సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి అధ్యక్షతన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, ఆఫీస్ సెక్రటరీ బాగన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, కార్యకర్తలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే



**నేటి సాక్షి, పటాన్‌చెరు :** ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని, నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఫాతిమా,కీర్తన, ఆకాంక్ష,లావణ్య,స్మితిక ఇటీవల జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది బంగారు వెండి పతకాలు సాధించారు. త్వరలోనే తమిళనాడు రాష్ట్రంలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ విద్యార్థులకు అండగా నిలిచారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గెలుపొందిన క్రీడాకారులను అభినందించడంతో పాటు, 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పాండు రంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, పరమేష్ యాదవ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌రావుపల్లిలో కోసా అంత్యక్రియలు!

**నేటి సాక్షి, సిరిసిల్ల :** ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిర్వహించిన ఎన్‌కౌంటర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్ రావు పల్లి గ్రామానికి చెందిన మావోయిస్ట్ అగ్రనేత కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా మృతిచెందాడు. విశ్వసనీయ సమాచారంతో చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో ఇరువర్గాల మధ్య తీవ్ర కాల్పులు చోటుచేసుకోగా, అందులో కోసా హతమైనట్లు పోలీసులు ధ్రువీకరించారు. కోసా గత కొన్ని దశాబ్దాలుగా మావోయిస్ట్ ఉద్యమానికి వ్యూహరచనకర్తగా, సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యునిగా కీలకపాత్ర పోషించారు. ఆయన తలపై భారీ బహుమతి ప్రకటించడంతో పాటు, భద్రతా సంస్థలు అతడిని అత్యంత వాంటెడ్ నాయకుడిగా గుర్తించాయి. ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు కోసా మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని, అధికారుల పర్యవేక్షణలో స్వగ్రామానికి తరలించారు. ఆయన మృతదేహం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లి గ్రామానికి చేరుకుంది. అక్కడ కుటుంబ సభ్యులకు అప్పగించగా, అంత్యక్రియలు గ్రామంలోనే నిర్వహించనున్నట్లు సమాచారం. కోసా మరణంతో మావోయిస్ట్ ఉద్యమానికి పెద్ద దెబ్బ తగిలిందని భద్రతా వర్గాలు పేర్కొంటున్నాయి. ఆయన అనుచరులు, మద్దతుదారులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురవగా, స్థానిక గ్రామ ప్రజలు కూడా విభిన్న భావోద్వేగాలతో స్పందిస్తున్నారు.








## 'బ్యూటీ అండ్ వెల్ నెస్'లో విద్యార్థులకు శిక్షణ

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో తిమ్మాపూర్ మండలం మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేకమైన బ్యూటీ అండ్ వెల్నెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వనజ తెలిపారు. ఆదివారం ఈ శిక్షణను కరీంనగర్ లోని యూనిక్ బ్యూటీ పార్లర్ లో ప్రారంభించారు. కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి విజిట్ చేసి, మాట్లాడారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ శిక్షణతో భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు సులభంగా పొందేలా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. శిక్షణనిస్తున్న బ్యూటీ పార్లర్ యజమాని జనగామ నవీన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ కార్యక్రమం పది రోజుల పాటు సాగుతుందని ఒకేషనల్ ట్రైనర్ శ్రీరామ్ మమత తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం జట్టు ప్రకటన




## రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్‌కు దక్కని చోటు

అక్టోబరు నుంచి వెస్టిండీస్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలో పనిచేసిన సెలెక్షన్ కమిటీ 15 మందితో టీమ్‌ను సమకూర్చింది. కానీ, ఇందులో రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లేకపోవడం టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేసింది. రాబోయే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త టీమ్‌ను ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. విండీస్ జట్టుతో జరగనున్న ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తాడు. గిల్ తొలిసారి స్వదేశంలో జరిగే టెస్టు సిరీస్‌కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా కాలి బొటనవేలు గాయం నుంచి ఇంకా కోలుకోని కారణంగా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోలేదు. టెస్టు జట్టులో పంత్ లేకపోవడం ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేసింది. పంత్ ఉంటే టీమ్‌ఇండియా కష్టాల్లో ఉంటే ఆదుకునేవాడని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మరోవైపు ఐపీఎల్ లో అద్భుతంగా రాణించిన బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా జట్టులోకి చేర్చుకోవడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. జట్టులో మిడిల్ ఆర్డర్ బలమైన వీరిద్దరూ లేని టీమ్‌ఇండియాను ఊహించడం కష్టమని వారి ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. 2025 ఆసియా కప్ ఫైనల్ ఆదివారం (సెప్టెంబర్ 28) దుబాయ్‌లో జరిగిన నాలుగు రోజుల తర్వాత అనగా అక్టోబర్ 2 నుండి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సిరీస్ ఓపెనింగ్ మ్యాచ్ జరుగుతుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది.

**వెస్టిండీస్‌తో జరగనున్న ఈ టెస్టు సిరీస్‌కు బీసీసీఐ ప్రకటించిన జట్టు..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్ జగదీశన్.

# అభిషేక్ సిక్సర్ల రికార్డు..




సూపర్ ఫామ్ లో ఉన్న భారత విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ తన ఖాతాలో మరో అరుదైన రికార్డును వేసుకున్నాడు. బుధవారం దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుతమైన అర్ధ సెంచరీ (37 బంతుల్లో 75, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ క్రమంలో అసియాకప్ ఒక ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్ గా కొత్త రికార్డును నెలకొల్పాడు. కేవలం 5 మ్యాచ్ ల్లోనే తను ఈ ఘనత సాధించడం విశేషం. గతంలో ఈ రికార్డు శ్రీలంకకు చెందిన ఓపెనర్ సనత్ జయసూర్య పేరిట ఉంది. 2008 ఎడిషన్ లో తను 14 సిక్సర్లు బాదడం విశేషం. అప్పుడు ఈ టోర్నీ వన్డే ఫార్మాట్ లో జరిగింది. టోర్నీ ఇప్పటివరకు 16 సిక్సర్లు బాదిన అభిషేక్.. బంగ్లాపై మ్యాచ్ లో ఐదు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తన జోరుతో మైదానంలోని ప్రత్యర్థి బౌలర్లు చేష్టలుడిగి చూస్తూ ఉండి పోయారు. భారీ సిక్సర్లతో తన జోరును కొనసాగిస్తూ, కేవలం 25 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న అభిషేక్.. సెంచరీ సాధిస్తాడని అభిమానులు ఆశించారు. గత మ్యాచ్ లో కూడా 70ం స్కోరు చేసిన అభిషేక్.. ఈసారి కూడా ఫ్యాన్స్ ను నిరాశపరుస్తూ మళ్లీ 70ం స్కోరుపైనే ఔటయ్యాడు. అయితే ఈసారి రనౌట్ రూపంలో తను ఔటవడం అభిమానులను షాక్ కు గురిచేసింది. ఇక సూపర్-4లో శ్రీలంకతో చివరి లీగ్ మ్యాచ్ తోపాటు ఫైనల్ (అర్హత సాధించడం దాదాపు ఖాయమే) మ్యాచ్ ఉండటంతో తన సిక్సర్ల సంఖ్యను మరింత పెంచుకోవాలని శర్మ అభిమానులు కోరుకుంటున్నారు. ఈనెల 26న లంకతో, ఫైనల్ మ్యాచ్ ఈనెల 28న జరుగుతుంది. ఇక ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ బెర్తు సాధిస్తుందన్న అంచనాతో బరిలోకి దిగిన భారత్.. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసి, భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది. నిజానికి ఇన్నింగ్స్ ఆరంభంలో అభిషేక్ చేసిన విధ్వంసంతో ఇండియా భారీ స్కోరు సాధిస్తుందని భావించినా, మిడిలార్డర్ విఫలం కావడంతో అనుకున్నదానికంటే చాలా తక్కువ స్కోరుకే పరిమితం అవ్వాల్సి వచ్చింది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా (29 బంతుల్లో 38, 4 ఫోర్లు, ఒక సిక్సర్)తో సమయోచిత బ్యాటింగ్ తో జట్టుకు మంచి స్కోరును అందించే ప్రయత్నం చేశాడు. మరో ఓపెనర్ శుభమాన్ గిల్ (29) కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఇక బౌలర్లలో రిషాద్ హుస్సేన్ రెండు వికెట్లతో రాణించాడు. ముస్తాఫిజుర్ రహ్మాన్ టీ20ల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించిన తొలి బంగ్లా దేశీ ప్లేయర్ గా తను రికార్డులకెక్కాడు.

# ఆస్ట్రేలియా-ఏ జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్

## కెప్టెన్‌గా స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ ఎంపిక



ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇండియా-ఏ జట్టును బీసీసీఐ ప్రకటించింది. స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌ను ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా నియమిస్తున్నట్టు బీసీసీఐ వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్ ఇండియా-ఏ జట్టుకు నాయకత్వం వహించనున్నారు. అంతకుముందు, ఆస్ట్రేలియా '%ూ%'తో జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లో కూడా శ్రేయస్ అయ్యర్ ఇండియా-ఏ కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే, రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి కొద్ది సమయం ముందు ఆయన ఆకస్మికంగా కెప్టెన్సీని వదులుకుని జట్టు నుంచి విడుదల కావడం చర్చనీయాంశమైంది. రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌కు ముందు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీని వదులుకోవడానికి ప్రధాన కారణం వెన్ను నొప్పి. గతంలో శస్త్రచికిత్స చేయించుకున్న శ్రేయస్ అయ్యర్.. మళ్లీ వెన్నులో కొద్దిగా పట్టేసినట్టు , బిగుసుకుపోయినట్టు అనిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగానే ఆయన రెడ్ బాల్ క్రికెట్ నుంచి ఆరు నెలలు విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని ఆయన బీసీసీఐకి కూడా తెలియజేశారు. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ.. ఇప్పుడు వన్డే సిరీస్‌కు సారథిగా బాధ్యతలు చేపట్టడం గమనార్హం.

**మొదటి వన్డేకు ఇండియా జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుద్ధవీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్.


**రెండు, మూడు వన్డేలకు ఇండియా జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుద్ధవీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.

**ఇరానీ కప్ కోసం 'రెస్ట్ ఆఫ్ ఇండియా' జట్టు:**

రజత్ పాటిదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ఆర్యన్ జుయల్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్-కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తనుష్ కోటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాష్ దీప్, అన్షుల్ కంబోజ్, సారన్ష్ జైన్.

# బిగ్ బాష్ లీగ్‌లోకి రవిచంద్రన్ అశ్విన్




భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచంలోని అత్యుత్తమ స్పిన్ బౌలర్లలో ఒకరైన రవిచంద్రన్ అశ్విన్.. ఆస్ట్రేలియాలోని ప్రముఖ బిగ్ బాష్ లీగ్ టీ20 టోర్నమెంట్‌లో ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. సిడ్నీ థండర్ జట్టు తమ 15వ బీబీఎల్ సీజన్ కోసం అశ్విన్‌ను తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీని ద్వారా బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న అత్యంత ప్రసిద్ధ, సీనియర్ భారతీయ ఆటగాడిగా రవిచంద్రన్ అశ్విన్ ఘనత సాధించారు. బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న మొదటి భారతీయ ఆటగాడు అశ్విన్ అని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ.. ఆ గౌరవం భారత అండర్-19 జట్టు మాజీ కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ కు దక్కుతుంది. ఉన్ముక్త్ చంద్ భారత క్రికెట్ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత, 2021-22 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికా కోసం క్రికెట్ ఆడుతున్నాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఐపీఎల్‌తో సహా భారత క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి పదవీ విరమణ చేసిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ టీ20 లీగ్‌లలో పాల్గొనడానికి అర్హులు. ఈ విధంగా చూస్తే, భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తర్వాత బిగ్ బాష్ లీగ్‌లో చేరిన రెండో భారతీయ ఆటగాడు, అత్యంత ప్రముఖ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్. రవిచంద్రన్ అశ్విన్ గతేడాది డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి, గత నెలలో ఐపీఎల్ టోర్నమెంట్ నుంచి తన రిటైర్మెంట్‌ను ప్రకటించారు. ఈ రిటైర్మెంట్ నిర్ణయమే అతనికి విదేశీ లీగ్‌లలో ఆడేందుకు మార్గం సుగమం చేసింది. 38 ఏళ్ల అశ్విన్ తన 221 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌తో సహా ఐదు జట్ల తరఫున ఆడి 187 వికెట్లు తీశారు. అంతర్జాతీయ స్థాయిలో 287 మ్యాచ్‌లలో 765 వికెట్లు పడగొట్టి, టెస్ట్ క్రికెట్‌లో 537 వికెట్లతో ప్రపంచంలో 7వ ప్రముఖ బౌలర్‌గా నిలిచారు. ఈ కొత్త ఒప్పందం గురించి రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "సిడ్నీ థండర్ జట్టు నన్ను ఎలా ఉపయోగించుకోబోతున్నారనే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. నన్ను ఆడించే విషయంలో వారికి ధైర్యం కూడా ఉంది. ఆ జట్టు నాయకులతో నేను జరిపిన సంభాషణలు చాలా బాగున్నాయి. డేవిడ్ వార్నర్ ఆడే విధానం నాకు చాలా ఇష్టం, మన కెప్టెన్ కూడా మనలాగే ఆలోచించడం ఎల్లప్పుడూ మంచి విషయం. థండర్ అభిమానుల కోసం నా అత్యుత్తమ ఆటను ప్రదర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని చెప్పారు. సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ మాట్లాడుతూ, "అశ్విన్ సిడ్నీ థండర్ జట్టును ఎంచుకోవడం నాకు చాలా గర్వంగా ఉంది. అతని ఉత్సాహం, విజయం సాధించాలనే కోరిక మమ్మల్ని ఆకర్షించాయి. టోర్నమెంట్ మధ్యలో అతని ప్రపంచ స్థాయి బౌలింగ్ జట్టుకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది. ఒక నాయకుడిగా, మార్గదర్శకుడిగా యువ ఆటగాళ్లకు అతని అనుభవం వెలకట్టలేనిది. పశ్చిమ సిడ్నీలో వేగంగా పెరుగుతున్న భారతీయ సమాజంతో అశ్విన్ అనుబంధం మాకు కొత్త అభిమానులను సృష్టిస్తుంది" అని అన్నారు. అశ్విన్ సిడ్నీ థండర్ జట్టులో డేవిడ్ వార్నర్, లాకీ ఫెర్గూసన్, సామ్ బిల్లింగ్స్, పాకిస్తాన్ ఆటగాడు షదాబ్ ఖాన్ వంటి స్టార్ ఆటగాళ్లతో కలిసి ఆడనున్నారు.

**సిడ్నీ థండర్ స్క్వాడ్:**

వెస్ అగర్, టామ్ ఆండ్రూస్, రవిచంద్రన్ అశ్విన్ (భారత్), కామెరూన్ బాన్‌క్రాఫ్ట్, సామ్ బిల్లింగ్స్ (ఇంగ్లాండ్), ఓలి డేవిస్, లాకీ ఫెర్గూసన్ (న్యూజిలాండ్), మాథ్యూ గిల్క్స్, క్రిస్ గ్రీన్, ర్యాన్ హాడ్లీ, షదాబ్ ఖాన్ (పాకిస్తాన్), సామ్ కోన్‌స్టాస్, నాథన్ మెక్‌ఆండ్రూ, బ్లేక్ నికితారాస్, డేనియల్ సామ్స్, తన్వీర్ సంఘా, డేవిడ్ వార్నర్.



# పాకిస్థాన్ ఆటగాళ్లపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు

భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ లో అతిగా ప్రవర్తించిన ఆ ఇద్దరు పాక్ క్రికెటర్స్ పై భారత్ క్రికెట్ బోర్డు చర్యలకు ఉపక్రమించింది. ఈవిషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ-మెయిల్ రూపంలో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. పాక్ ప్లేయర్లు హారిస్ రవూఫ్, ఫర్హాన్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరే అవకాశం ఉంది. వారు ఇవ్వని పక్షంలో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఎదుట వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది. భారత్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేసిన తర్వాత గన్‌షాట్ చూపిస్తూ హావభావాలు ప్రదర్శించాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి చేష్టలకు పాల్పడటం విమర్శలకు దారితీసింది. తన సెలబ్రేషన్స్‌ను ఫర్హాన్ సమర్థించుకొనేందుకు ప్రయత్నించాడు. అప్పటికప్పుడు అలా సంబరాలు చేసుకున్నా..బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను అని వ్యాఖ్యానించాడు. హారిస్ రవూఫ్ ఏకంగా జెట్ ఫ్లైట్‌లు కూలినట్లు 6-0 అని సైగలు చూపించాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్ విమానాలను తమ సైన్యం కూల్చేసిందని పాక్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేసేలా హారిస్ చేష్టలు ఉన్నాయనేది ప్రధాన విమర్శ. ఇక భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో వాగ్వాదానికీ దిగాడు. ఇప్పటికే రిఫరీ విషయంలో అవమానాలు ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్‌పై అక్కసును మాత్రం వదలట్లేదు. టీమ్‌ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌పై భారత్ విజయం సాధించింది. ఆ గెలుపును పహల్గాం ఉగ్రదాడి బాధితులు, భారత సైన్యానికి అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడించాడు. ఇప్పుడు అదే పాక్ కడుపు మంటకు కారణమైంది. సూర్య వ్యాఖ్యలు రాజకీయపరంగా ఉన్నాయంటూ ఐసీసీ దృష్టికి పీసీబీ తీసుకెళ్లింది.



# ఫైనల్ ముందు టీమిండియాను వెంటాడుతున్న భయం ఏంటి?

ఆసియా కప్ 2025లో టీమిండియా అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా గ్రూప్ దశలో అప్రతిహతంగా విజయాలను సాధించింది. సూపర్-4 రౌండ్‌లోనూ బలమైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను వరుసగా ఓడించి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు బలంగా కనిపిస్తున్నా.. భారత జట్టును ఓ భయం వెంటాడుతోంది. అదే.. దారుణమైన ఫీల్డింగ్ వైఫల్యం. టీమిండియా వరుసగా 2 సూపర్-4 మ్యాచ్‌లలో చేసిన ఈ పెద్ద పొరపాటే ఫైనల్లో టైటిల్‌ను దూరం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పాకిస్తాన్ జట్టుతో జరిగిన కీలకమైన సూపర్-4 మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు చూపించిన ప్రదర్శన ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. జట్టు ఏకంగా 5 క్యాచ్‌లు వదిలేసింది. అంతే కాకుండా ఓ సులవైన రనౌట్ అవకాశాన్ని కూడా కోల్పోయింది. అంటే 6 వికెట్లు తీసే అవకాశాలను వదులుకోవడం ప్రపంచ స్థాయి జట్టుగా పేరున్న భారత్ కు తగని విషయం. ఈ వైఫల్యం జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. పాకిస్థాన్‌పై చేసింది ఒక్క మ్యాచ్ పొరపాటు అనుకుంటే.. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఫీల్డింగ్‌లో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఆ మ్యాచ్‌లోనూ భారత ఆటగాళ్లు 5 క్యాచ్‌లు వదిలేశారు. ఇందులో అత్యంత విచిత్రమైన అంశం ఏమిటంటే, ఈ 5 క్యాచ్‌లలో ఏకంగా నాలుగు క్యాచ్‌లు కేవలం ఒకే బ్యాట్స్‌మెన్ సైఫ్ హసన్ ఇచ్చినవే. "క్యాచెస్ విన్ మ్యాచెస్" (క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి) అనే సూత్రం క్రికెట్‌లో అందరికీ తెలిసిందే. సూపర్-4 మ్యాచ్‌లలో తక్కువ బలమైన జట్లపై ఈ పొరపాట్లు చేసినా విజయం సాధించినప్పటికీ, ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లలో ఇలాంటి చిన్న పొరపాటు కూడా జట్టుకు భారీ నష్టాన్ని, టైటిల్‌ను కోల్పోయే ప్రమాదాన్ని కలిగించవచ్చు. ప్రపంచ స్థాయి జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్‌కు ముందు తమ ఫీల్డింగ్ లోపాలను తక్షణమే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ చేరినా.. కప్పు గెలిచే అవకాశం చేజారే ప్రమాదం ఉంది. ఫైనల్‌లో టీమిండియా తమ ఫీల్డింగ్‌ను పటిష్టం చేసుకొని టైటిల్‌ను గెలుచుకుంటుందో లేదో వేచి చూడాలి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆ టాలీవుడ్ హీరో వల్లే సాధ్యం..

## డాన్స్ పెర్ఫార్మన్స్ పై తమన్నా కామెంట్స్!

అల్లు అర్జున్ ని డాన్స్ లో బీట్ చేసేవారు ఎవరు లేరు అంటారు ఆయన అభిమానులు. అల్లు అర్జున్ డాన్స్ మూమెంట్స్ ప్రతి ఒక్క సినిమాలో చాలా అద్భుతంగా ఉంటాయి. ఎంతోమంది ఈయన డ్యాన్స్ చూసే అభిమానులుగా మారతారు.అయితే అలాంటి అల్లు అర్జున్ కారణంగానే తాను కూడా డ్యాన్స్ లో పర్ఫెక్షన్ నేర్చుకున్నాను అంటోంది ఓ హీరోయిన్. ఆమె ఎవరో కాదు తమన్నా.. రీసెంట్ గా తమన్నా పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే తనకి డ్యాన్స్ ఇంత పర్ఫెక్ట్ గా రావడానికి కారణం అల్లు అర్జున్ అంటూ తాజా ఇంటర్వ్యూలో బయటపెట్టింది. తమన్నా ఇటీవల తాను నటించిన 'డు యూ వన్నా పార్ట్నర్' అనే వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను అల్లు అర్జున్ కారణంగానే డాన్స్ లో ఉండే నైపుణ్యాలను నేర్చుకున్నాను. బద్రీనాథ్ సినిమా చేసే సమయంలో అల్లు అర్జున్ నన్ను చాలా ఎంకరేజ్ చేశాడు. ఆయన నుండే నేను డాన్స్ పర్ఫెక్షన్ నేర్చుకున్నాను. అల్లు అర్జున్ ఇచ్చిన సలహా.. డ్యాన్స్ ను మెరుగుపరచడంలో సహాయపడింది. అందుకే సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేయడానికి కూడా ఒప్పుకుంటున్నాను" అంటూ తెలియజేసింది. అలా అల్లు అర్జున్ కారణంగా డాన్స్ లో ఉండే పర్ఫెక్షన్ నేర్చుకున్న తమన్నా.. ఇలా ఎన్నో సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ అలరిస్తోంది. ముఖ్యంగా చాలామంది తమన్నా అభిమానులు ఆమెని సినిమాలో కీ రోల్ లో చూడడం కంటే.. సినిమాలో స్పెషల్ సాంగ్ లో చూడడానికే ఇష్టపడుతున్నారు. అందుకే చాలామంది దర్శక నిర్మాతలు కూడా ఫ్యాన్స్ కోరిక మేరకు తమన్నాని ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో తీసుకుంటున్నారు. అలా రీసెంట్గా బాలీవుడ్ లో వచ్చిన స్త్రీ 2 మూవీలో "ఆజ్ కీ రాత్" పాటతో సంచలనం సృష్టించడమే కాకుండా తాజాగా షారుక్ ఖాన్ తనయుడు తీసిన వెబ్ సిరీస్ లో "గఫూర్" అనే స్పెషల్ సాంగ్ తో అందరినీ ఆకట్టుకుంది. అలాగే కోలీవుడ్లో రజినీకాంత్ నటించిన జైలర్ మూవీలో "నువ్వు కావాలయ్యా" అనే పాటతో సౌత్ ఇండస్ట్రీని షేక్ చేసింది తమన్నా. అలా తన డ్యాన్స్ స్టెప్పులతో అందరినీ అలరిస్తూ వరుస ఆఫర్స్ అందుకుంటుంది..







## జయం రవికి మరో షాక్

### ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు


తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

## షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు



మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌పోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

## హాట్ ఫోజులతో జాన్వీ



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా సాంప్రదాయ దుస్తులతో మెరిసింది. జాన్వీ కపూర్ లేటెస్ట్ లుక్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఈ ఫోటోలు పంచుకోవడంతో పాటు అభిమానులకు నవరాత్రి శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. జాన్వీ కపూర్ నుండి రాబోయే తాజా మూవీ 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారి'.. ఈ సినిమా చిత్ర యూనిట్ తో కలిసి జాన్వీ కపూర్ దిగిన కొన్ని అద్భుతమైన ఫోటోలని తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ ఫోటోలలో జాన్వీ కపూర్ తో పాటు చిత్రయూనిట్ అందరూ ట్రెడిషనల్ డ్రెస్సులు వేసుకొని కనిపించారు. అలాగే ఈ ఫోటోకి క్యాప్షన్ గా "నవరాత్రి శుభాకాంక్షలు" అంటూ రాసుకొచ్చింది. సాంప్రదాయమైన దుస్తులు ధరించిన జాన్వీ కపూర్ ఆ లుక్ లో చాలా అద్భుతంగా కనిపించింది.. సాంప్రదాయ దుస్తుల్లో కూడా హార్ట్ ఫోజులు ఇచ్చింది అంటూ కొంతమంది ఫాలోవర్స్ కామెంట్లు చేస్తున్నారు.

## సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత–రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
26 సెప్టెంబర్2025


# త్రిశక్తి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో దుర్గా శరన్నవ రాత్రోత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, కుంకుమా ర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ త్రిశక్తి మాత ఆలయంలో దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు అమ్మవారికి మహిళలు కుంకుమార్చనలు నిర్వ హిస్తున్నారు. ప్రతి రోజు చండీ హవనం, మరియు శుక్రవారం రోజున బోనాల పండుగ, శనివారం లక్ష గాజుల అర్చన, సోమవారం రోజున సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, మంగళవారం రోజున దుర్గాష్టమి సందర్భంగా చండి హవనం, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అదువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**
- **చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ పరిశీలన**



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపుణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత దయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

**చందుర్తి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు. చందుర్తి మండల కేంద్రం, కట్టలింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో పోలిశెట్టి లక్ష్మి, కట్టలింగంపేటలో పల్లికొండ మౌనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

పర్యటనలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

- **అపోలో ఫార్మసీలు నమ్మకానికి, సేవకు ప్రతీకలు**
- **వరల్డ్ ఫార్మసిస్టుల దినోత్సవంలో విసి డా. వినోద్ భట్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, సెప్టెంబర్ 25:** ఆరోగ్య రంగంలో విశేష కృషికి అంకితం అయిన ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం – 2025ను అపోలో విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రాజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వినోద్ భట్ మాట్లాడుతూ. ఔషధ నిపుణులు ఆరోగ్య రంగంలో కీలక భాగస్వాములు. రోగుల ఆరోగ్య సంరక్షణ, మందుల సురక్షిత వినియోగం, నాణ్యత మరియు సరైన సూచనల విషయంలో వారి పాత్ర అపారమైనది. కోవిడ్ సమయంలో ఫార్మసిస్టుల సేవలు సమాజంలో విశేష గుర్తింపు పొందాయి. ఫార్మసిస్టులు కేవలం మందులు ఇవ్వడమే కాదు, ప్రజల్లో మందుల వినియోగంపై అవగాహన కల్పించడం, దుష్ప్రభావాలను నివారించడం కూడా వారి బాధ్యత అని పేర్కొన్నారు. అపోలో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్‌ను నడుపుతోంది. దేశవ్యాప్తంగా 6,500 మందుల ఔట్‌లెట్లు ఉన్నాయి. ప్రపంచంలోని 12 అగ్రగణ్య ఫార్మసీలలో అపోలో ఒకటి. ఆన్‌లైన్ మెడిసిన్ సేవలలో కూడా అపోలో ముందున్నది. పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా తెలుసుకోవడం, అపోలో ఫార్మసీ సేవల అత్యంత విశ్వసనీయతకు నిదర్శనమని భట్ అన్నారు. ఈ సందర్భంలో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం మనకు ఫార్మసీ రంగంలోని బాధ్యతలను గుర్తు చేయిస్తుంది. ఫార్మసిస్టులు కేవలం మందులు ఇస్తే సరిపోదు, ప్రజలకు మందుల వినియోగం, భద్రత, ఆరోగ్య పరిరక్షణలో అవగాహన కల్పించడం ముఖ్యం. కోవిడ్ సమయంలో ఫార్మసిస్టుల సేవలు స్ఫూర్తిదాయకం' అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించే వీడియో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సృజనాత్మక స్కిట్ ప్రదర్శన ద్వారా ఫార్మసీ రంగంలో ఆవగాహన, భద్రతా ప్రాధాన్యత గురించి స్పష్టమైన సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, డీన్లు డాక్టర్ రామయ్య ఇటుమల్ల, డాక్టర్ జగదీషన్, ఎఐఎంఎస్ఆర్ ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచ్చితానంద ఆడిగ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, అలయిడ్ హెల్త్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ సుచరిత పి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయంలో శివలింగాన్ని హత్తుకున్న వానరం..!

**వానర భక్తిని చూసి పరవశించిపోయిన భక్తులు..**



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర దేవాలయంలో గురువారం అరుదైన ఘటన జరిగింది. భీమేశ్వర దేవాలయంలో ఉన్న శివలింగాన్ని ఓ వానరం హత్తుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. శివలింగాన్ని ఆ వానరం కాసేపు హత్తుకుని అలానే ఉండిపోయింది. ఆలయానికి వచ్చిన భక్తులు ఈ సన్నివేశాన్ని తమ మొబైల్ ఫోన్‌లలో చిత్రీకరించారు. అరుదుగా జరిగే ఈ సంఘటనను అక్కడికి విచ్చేసిన భక్తులు వానరం భక్తిని చూసి పరవశించిపోయారు.

# ఏడుపాయల దుర్గమ్మ ను దర్శించుకున్న....

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి....**



**నేటి సాక్షి, ( భూమయ్య) మెదక్ జిల్లా, కొల్చారం :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంజీరా నది తీరాన వెలిసిన ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గభవాని మాత అమ్మవారిని గురువారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి దర్శించుకున్నారు. ఆమెకు పండితులు, స్వాగతం పలికారు వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ కూష్మాండ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు బండారి గంగాధర్, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, నాయకులు మీరాజ బుచ్చిరెడ్డి, స్రవంతి, చిరంజీవి, సునీల్ యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసలు అందుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రశంసలు అందుకున్నారు. తుడా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మూడు నెలల వ్యవధిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తూ కూటమీ ప్రభుత్వం పట్ల ప్రజల్లోమరింత నమ్మకాన్ని కల్పిస్తున్న డాలర్స్ దివాకర్ రెడ్డి పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారు మెచ్చుకుంటూ ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కి వివరించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి డాలర్స్ దివాకర్ రెడ్డిని మెచ్చుకుంటూ ప్రశంసించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పి. హరినాథ్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చిత్తూరు జిల్లాకు చెందిన పి హరినాథ్ రెడ్డి ఎంపికయ్యారు. సిపిఐ 25వ జాతీయ మహాసభలు చండీగఢ్ లో ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగాయి. మహాసభలు చివరి రోజైన గురువారం జాతీయ కౌన్సిల్ నూతనంగా ఎన్నికయింది. జాతీయ కౌన్సిల్ కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఏడుగురు ఎంపిక అయ్యారు. అందులో చిత్తూరు జిల్లా సంబంధించి సీనియర్ నాయకుడైన పీ హరినాథ్ రెడ్డికి చోటు లభించింది. పార్టీలోనూ, అనుబంధ విభాగాల్లోనూ దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా వివిధ పదవుల్లో చు-రుకైన పాత్ర పోషించారు. ప్రధానంగా ఎఐటియుసి ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించారు. ఫలితంగా 2000 సంవత్సరంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేసి, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేశారు. వివిధ ప్రజా సమస్యలపై అవిశ్రాంత పోరాటం చేశారు. పేద ప్రజల పక్షాన వివిధ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. రాష్ట్రంలోనే ప్రముఖ పట్టణమైన తిరుపతి పరిసర ప్రాంతాలలో వేదాంతపురం తదితరచోట్ల నిరుపేద ప్రజలకు భూ పోరాటం ద్వారా ఇళ్లస్థలాలను పంపిణీ చేశారు. దశాబ్ద కాలానికి పైగా జిల్లా కార్యదర్శిగా ఉంటూ పార్టీ కోసం తీవ్రంగా కృషి చేసిన హరినాథ్ రెడ్డి , ఆ తర్వాత రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. పదవులతో నిమిత్తం లేకుండా పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో తాజాగా చండీగఢ లో జాతీయ మహాసభల్లో జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఆయన ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ కే నారాయణ తర్వాత రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఆయన తర్వాత చిత్తూరు జిల్లా నుంచి జాతీయ కౌన్సిల్ కు ఎన్నికైన నాయకుడు హరినాథ్ రెడ్డి మాత్రమే. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఉంటూ విశాలాంధ్ర పత్రిక జనరల్ మేనేజర్, తిరుపతి జిల్లా పార్టీ బాధ్యులు గాను వ్యవహరిస్తున్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు




- **జగిత్యాలలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.. మేధావుల సమావేశం**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జగిత్యాల (సెప్టెంబర్ 25):రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షులు బిజెపి సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు జగిత్యాల బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు వారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సేవపక్ష కన్వీనర్ రాగిళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ 1937లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా 1952లో భారతీయ జనసంఘ్ ఆవిర్భావం తర్వాత ఉపాధ్యక్షులుగా 1967 సంవత్సరంలో జనసంఘ్ జాతీయ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించి దేశానికి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన దీన్ దయాల్ ఉపాధ్యాయ సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగ జీవి అని సమాజానికి ఆదర్శంగా నిలిచిన వారని అన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తరువాత రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికి అందరికీ సమానంగా అందాలని దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి పేదవాడికి అందినప్పుడే నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లవుతుందని అన్నారని గుర్తు చేశారు.వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని వారి ఆశయ సాధన కోసం బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

### మేధావుల సమావేశం

మేధావుల సమావేశంలో జిల్లాలోని వివిధ వర్గాలకు చెందిన మేధావులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి వారి మద్దతు కోరుతూ కార్యక్రమాలన్నీ ప్రజలకు చేరే విధంగా మేధావులు తోడ్పాటు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు వడ్డేపల్లి శ్రీనివాసన్ ,నలువాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శిలు పాత రమేష్,తుకారాం గౌడ్ పట్టణ, మండల అధ్యక్షులు కొక్కు గంగాధర్, రెంటం జగదీష్, కుమ్మరి తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సిరికొండ రాజన్న, ఆముదరాజు,ఇట్యాల రాము, దురిశెట్టి మమత, సీనియర్ నాయకులు జున్ను రాజేందర్, మరిపెల్లి సత్యం, చందోలి లక్ష్మణ్, బద్దెల గంగరాజం, దిటీ వెంకటేష్, కా శెట్టి తిరుపతి, మామిడాల రాజగోపాల్, దురుశెట్టి రమణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ఏఐటియుసి డిమాండ్

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయం, అదేవిధంగా మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఐటియుసి పేట జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు దాదాపు నాలుగు ఐదు నెలల నుండి జీతాలు లేక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. కనీసం దసరా పండుగను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పేట జిల్లా అధికారులు గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా పని చేయించుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తున్న నేటికీ కేవలం మాటలకే పరిమితమైందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల కార్మికుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారి శ్యాంసుందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల ఎంపీడీవో ఎంపీఓ లకు గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కురుమక్క, లక్ష్మమ్మ సరోజ, సత్తెమ్మ, అరుణమ్మ, రఘు, రాజన్న, బాలయ్య, అశోక్ కుమార్, నారాయణ, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



- **పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి**

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 25 :** ప్రజా పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం ఇబ్రహీంపట్నం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, మండల డి వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్, యూత్ మండల అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, కాటేకొండ అంజనేయులు, ఇబ్రహీంపట్నం పట్నం అధ్యక్షులు సత్యనారాయణ, జనార్ధన్ తెలుగు శివ, శ్యామ్ సుందర్ రెడ్డి, వేణుగోపాల్, రవికుమార్,లు పాల్గొన్నారు.

## శాఖంబారి అలంకరణ లో దుర్గా దేవి



**నేటి సాక్షి ( పూరెళ్ల బాపు )జగిత్యాల టౌన్ :** జగిత్యాల ( సెప్టెంబర్ 25):ఈ రోజు జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో దుర్గా మాత శాఖంబరి అలంకరణలో దుర్గ దేవి 4 వ రోజు గురు వారం అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మాతలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి కమిటి సభ్యులు భక్తులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా చర్యలు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 25 :**మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ ( ఈస్ట్ ) లో 10 లక్షల రూపాయలతో కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ డిజిఎం సతీష్ మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

### జగిత్యాల గౌతమ విద్యా సంస్థల చైర్మన్ దంపతులకు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జగిత్యాల ( సెప్టెంబర్ 25):జగిత్యాల గోవిందు పల్లె గౌతమ హై స్కూల్ చైర్మన్ కంది కైలాసం, అన్నపూర్ణ దంపతులు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు పొందడం జరిగింది. ఈ అవార్డు కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని ప్రముఖ ఎలాక్ట్రానిక్ మీడియా నిర్వహించడం జరిగింది. ఈ అవార్డు ని సినీ యాక్టర్ తనికెళ్ళ భరణి చేతుల మీదుగా పొందడం జరిగింది. పాఠశాల చైర్మన్ దంపతులు అవార్డు పొందిన సందర్భంగా కరస్పాండంట్ డాక్టర్ శరత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కె టీ ఆర్, సినీ డైరెక్టర్ హరీష్ శంకర్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
26 సెప్టెంబర్2025


# ఘనంగా పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యా జయంతి వేడుకలు



- చురుగ్గా మరికల్ లో మొక్కలు నాటే కార్యక్రమం

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 25:** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పండిత్ దిన్ దియాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం మహబూబ్‌నగర్ సూచనల మేరకు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో మణికంఠ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా నిర్వహణతో పాటు మొక్కలు నాటడం జరిగింది. ముఖ్య అతిథిగా టి.లక్ష్మీ వెంకటేశ్వరరావు గారు, మణికంఠ జూనియర్ కళాశాల డైరెక్టర్ పాల్గొన్నారు. పండిట్ దిన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గారు ప్రముఖ తత్వవేత్త, ఆర్థికవేత్త, రాజకీయ నాయకులు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవ వాదం సిద్ధాంతం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల ప్రగతికి కృషి చేశారు. భారతీయ సంస్కృతి, విలువల ఆధారంగా దేశ అభివృద్ధి జరగాలని ఆయన నమ్మకం. ఈ కార్యక్రమంలో మరికల్ యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు అశోక్, ఇంతియాజ్, విగ్నేష్, శ్రీకాంత్, చెన్నకేశవులు, ముబారక్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహబూబ్నగర్ ఎంపీ కి బిజెపి నాయకుల వినతి

**నేటి సాక్షి, నారాయణపేట సెప్టెంబర్ 25:** నారాయణపేట జిల్లాలోని మక్తల్ ప్రాంతంలో గల ధార్మిక సంఘాలు అందరం కలిసి చేసే విన్నపం ఏమనగా, మక్తల్ లో గల హైవేపై మున్సిపాలిటీకి వెళ్లే చౌరస్తా దగ్గర కొంతమంది కావాలని పెరియార్ చౌరస్తాగా నామకరణం చేశారు .గతంలో ఇదే చౌరస్తా పేరు భగత్ సింగ్ చౌరస్తా గా ఉండేది దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన భగత్ సింగ్ గారి పేరును మార్చడం ఆయనను అవమానించినట్టే. ఎంతోమంది స్వతంత్ర ఉద్యమకారులు ,తెలంగాణ ఉద్యమకారులు , భారతదేశ సమగ్రత, ఔన్నత్యాన్ని పెంచిన వారు ఉండగా , ఏర్పాటు వాది విచ్ఛిన్న కారుడైన వాడు, రాజ్యాంగాన్ని నడి వీధిలో తగలబెట్టిన వాడు, కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని అనేక పర్యాయాలు అవమానించిన వాడు అయినా పెరియార్ పేరు పెట్టడం తీవ్రంగా వ్యతిరేకించదగ్గ విషయం.



కావున మా పై దయ ఉంచి అక్కడ వెలసిన పెరియార్ ఫ్లెక్సీని సంబంధిత అధికారులకు చెప్పి తొలగించే విధంగా చర్యలు తీసుకోగలరని మనవి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి



- పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ..
- దేవరకద్రలో నియోజకవర్గ పెన్షన్ దారుల సన్నాహక సదస్సు..

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 25:** వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో శ్రీనివాస్ గార్డెన్ లో దేవరకద్ర నియోజకవర్గ సన్నాహక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీఎస్), ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.4000 మరియు వికలాంగుల కు 6 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశారని ఆయన ఆరోపించారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు,మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ. 4 వేలకు పెంచుతామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారన్నారు. ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటు వేశాక ముఖ్య మంత్రి అయి పెన్షన్ దారులందర్నీ మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నా అన్నారు. 50 లక్షల పెన్షన్ దారుల పక్షాన వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం చేస్తుందని అన్నారు. వెంటనే 4000,6000 లు పెంచి ఇవ్వాలని అదేవిధంగా కొత్త పెన్షన్ దారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ నవంబర్ లో పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మహా గర్జన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లపల్లి నరేందర్, జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి (జిల్లా ఇంచార్జి) బొర్ర బిక్షపతి మాదిగ,రాష్ట్ర కార్యదర్శి (జిల్లా కొ ఇంచార్జి) భైరపోగు శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ దేవరకద్ర నాయకుడు



బాలరాజు మాదిగ, విహెచ్పిఎఫ్ మండలం ఇంచార్జి మట్టం పారిజాత, మండలం అధ్యక్షులు వెంకటేష్, శ్రీలక్ష్మి, కొండ తిరుపతయ్య, యం. ఆంజ నేయులు, మాధవ్ రెడ్డి,వెంకటమ్మ, కృష్ణ రెడ్డి, వెంకట్రా ములు, జైపాల్ రెడ్డి, నాగన్న, శ్రీరాములు, దగ్గుల బాలరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి

- శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు ఉపరాష్ట్రపతి చేరుకోగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటే శ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసిం హస్వామివారిని దర్శించు కున్నారు. వేదాశీర్వచనం అనంతరం వారికి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. అటు తరువాత 2026 సంవత్సరానికి సంబంధించిన టిటిడి క్యాలెండర్లు, డైరీలను ఉపరాష్ట్రపతికి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిటిడి బోర్డు సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి బిజెపి శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా మరియు భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటూ శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ మరణ అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి భారతదేశానికి బిజెపి సేవలందించేందుకు పునాదులు వేశారని గుర్తు చేస్తూ వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు, మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, కౌన్సిల్ మెంబర్ పోసేటి రాకేష్, బూత్ అధ్యక్షులు, బోరుగాయ తిరుపతి, చిర్రం తిరుపతి, మర్రి రాజు,నాయకులు మల్లారెడ్డి, నరసయ్య, తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన తుడా చైర్మన్

డాలర్స్ దివాకర్ రెడ్డి...



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి డిబిఆర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అయోధ్య రామమందిర నమూనా ఆలయాన్ని అందులోని బాల రామున్ని సందర్శించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు విలేకరులతో మాట్లాడారు. 200 మంది కళాకారులు నెలరోజుల పాటు శ్రమించి అయోధ్యలో నిర్మించిన రామ మందిర నమూనా ఆలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ నమూనా ఆలయాన్ని తిరుపతి జిల్లా ప్రజలు విచ్చేసి దర్శించాలని కోరారు. పిల్లలు పెద్దలు సాయంత్రం వేళ ఆటవిడుపుగా ఎగ్జిబిషన్ కి వచ్చి తిలకించాలని కోరారు.

# యాస్వాడ నుండే బ్రిడ్జి వేయాలంటూ సంతకాల సేకరణ



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని చుక్కారావుపల్లె నుండి కాజీపూర్ వరకు నిర్మించబోతున్న బ్రిడ్జ్ రానును మార్చాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ గురువారం మండలంలోని హనుమాజ్ పల్లి గోపాల్ పూర్ మాదాపూర్ గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు చొక్కారావుపల్లె నుండి బ్రిడ్జి వేస్తే ప్రజలకు ఉపయోగ లేదని ఈ ప్లాను మార్చి యాస్వాడ నుండి లేదా మైలారం నుండి మూడు మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. గతం 40 సంవత్సరాల నుండి ఇక్కడి ప్రాంత ప్రజలు విద్యకు వైద్యానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నేరువరం బెజ్జంకి ఇల్లంతకుంట ఈ మూడు మండలాలు అభివృద్ధి బాటలో నడవాలంటే బుజ్జి నిర్మాణాన్ని యాస్వాడ లేదా మైలారం నుండి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రజాప్రతి సేకరణ సంతకాలు చేశారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## బతుకమ్మ చీరల పంపిణీ ఎప్పుడు మహిళంటే చులకన

**బిఆర్ఎస్ జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న**



**నేటిసాక్షి/మంగపేట :** తెలంగాణ లో బతుకమ్మ పండుగ సమీపిస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చీరల పంపిణీపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వకపోవడాన్ని బిఆర్ఎస్ జిల్లా నియోజకవర్గం నాయకుడు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేళ చీరల పంపిణీ కోసం పూర్వ ప్రభుత్వం బిఆర్ఎస్ ముందుగానే చర్యలు తీసుకుని ఆయా గ్రామాల వరకు చీరలు చేరేలా ముందస్తు చర్యలు ఉండేవాని గుర్తుచేశారు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళల పండుగపై ఎలాంటి పట్టింపు చూపకపోవడం ఆడబిడ్డలలో తీవ్ర అసంతృప్తి కలిగించిందని ఆయన అన్నారు పండుగ రోజులు దగ్గరపడుతున్నా చీరల పంపిణీపై ఒక్క ప్రకటన కూడా వెలువడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మహిళల పై ఇంత చిన్న చూపు తగదని మహిళల ఆత్మీయ పండుగ బతుకమ్మను చిన్నచూపు చూడకుండా తక్షణమే చీరల పంపిణీ ప్రారంభించాలని భూక్యా జంపన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా అధికారులు మాలిక్ పాషా, భారత్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్ దిన్ ఏక్ గంట ఎక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ ప్రతిపాదనలు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జగిత్యాల ( సెప్టెంబర్ 25):జిల్లాలోని జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేయుచున్న దాదాపు 1600 మంది ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ మరియు ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డి కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జీవో ఎంఎస్ నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారుల మంజూరు చేసిన జిపిఎఫ్ లోన్స్ మరియు పార్ట్ ఫైనల్స్ ప్రతిపాదనలు నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి అని వారు తెలిపారు.

## కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చిన మైసమ్మ అమ్మవారు

- అన్న ప్రసాద వితరణ చేసిన బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జెట్ట కిషోర్

**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 25 :** ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి నాల్గవ రోజు గురువారం సందర్భంగా అమ్మవారు భక్తులకు కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయం కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్ధ ప్రసాదాలు అందజేశారు అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జట్ట కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేటలో ఆయుధాల తనిఖీ-డీఎస్పీ శ్రీనివాసరావు



**నేటి సాక్షి, నారాయణపేట,సెప్టెంబర్ 25 :** వార్షిక తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ డిజిపి ఆఫీస్ నుండి వచ్చిన డిఎస్పి శ్రీనివాసరావు గురువారం రోజు నారాయణపేట పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని ఆయుధాలను తనిఖీ నిర్వహించడం జరిగింది. అంతకుముందు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిని, డీఎస్పీ శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని వివిధ రకాల ఆయుధాలను, వాటి పనితీరు, పోలీస్ సిబ్బంది వద్ద ఉన్న అన్ని ఆయుధాల పరిస్థితి, మెయింటెనెన్స్ బుల్లెట్ల నిల్వ రికార్డులు తదితర అంశాలను డిఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది ఆయుధాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం సరైన రీతిలో సంరక్షించడం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. అత్యవసర పరిస్థితులలో తక్షణం వినియోగానికి ఆయుధాలు సజావుగా ఉండేలా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా తమ ఆయుధాలను తనిఖీ నిర్వహించుకొని పరిశుభ్రంగా మంచి కండిషన్ లో ఉంచుకోవాలని డిఎస్పీ గారు సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్.ఐ నరసింహ, ఆర్ఎస్ఐ లు శివశంకర్, శిరీష, కృష్ణ చైతన్య, అర్సీ లు నరేందర్ గౌడ్, యాదయ్య, పోలీసు సిబంది పాల్గొన్నారు.

## పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

- నివాళులర్పించిన బిజెపి మండల్ అధ్యక్షులు యాదేశ్
- మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు
- నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలోని సేవా పక్వాడ్ మండల కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రంగారెడ్డి జిల్లా సేవా పక్వాడ్ కన్వీనర్ కే అనంతయ్య గౌడ్ మాట్లాడుతూ, ఏకాత్మతా మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలను విరివిగా ప్రచారం చేసిన మహనీయుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలందరూ మొక్కలు నాటి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షులు తెల్గమల్ల యాదిష్,బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ డబిల్ గూడ సర్పంచ్ బుగ్గని శంకర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు,మాధవ్ గుత్తి రాజు,ప్రకాష్ మంత్రి కర్ణాకర్ బాబు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు అని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదేశ్ తెలియజేశారు

## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు



- అక్టోబర్ 22 నుండి కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు..
- జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్..
- బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచన

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలంలోని ప్రధాన దేవాలయమైన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 22 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకిలతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు–సూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆవిష్కరించారు. అనంతరం కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలపై జిల్లా కలెక్టరేట్ లో అన్ని శాఖల అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే కో – ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. ప్రధానంగా అలంకార మహోత్సవం రోజు మరియు ఉద్దాల ఉత్సవం రోజు ప్రజలు లక్షలాదిగా తరలి వస్తారని, దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్ ల వద్ద, పార్కింగ్ వద్ద పటిష్టమైన బారికేడ్ల వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని, మహాలక్ష్మీ ఉచిత బస్సు సౌకర్యం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్కువ బస్సులు నడపానన్నారు. ముఖ్యమైన రహదారులు వెడల్పు చేసి, రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, చైన్ స్నాచింగ్, పిక్ పాకెటర్లను దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ పోలీస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఈవ్ టీజింగ్ దృష్టిలో ఉంచుకొని షీ టీంలు ఏర్పాటు చేయాలని, వీఐపీలకన్న సామాన్య భక్తులకే ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే అన్నారు. భక్తులకు ఎలాంటి లోటు లేకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తూ, అందరం కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కురుమూర్తి దేవస్థానం పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
26 సెప్టెంబర్2025



# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

**బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే నర్సంగౌడ్**



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 25 :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు చొప్పున నాటాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే నర్సం గౌడ్ అన్నారు. సేవ పక్షం 2025 కార్యక్రమాలలో భాగంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం మరికల్ మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడ కమ్యూనిటీ హాల్ దగ్గర మొక్కలు నాటిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డోకూరు తిరుపతిరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ , , మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ , మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి గారు, సేవాపక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు పోలేమోని రమేష్ సురేందర్ గౌడ్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు మేర్వ రాజు గారు, మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్ గారు వెంకటేష్, చెన్నయ్య, ఓం ప్రకాష్,మహేష్, స్వామిగుప్తా, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి




- **స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని పోరాడినందుకు అక్రమ కేసులు - శ్రీరాములు అందెల**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ లో శ్రీరాములు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతనంగా నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఒక వర్గం వారిని తీసుకువచ్చి వారికి ఇండ్లను కేటాయించడంపై రెండు సంవత్సరాల కిందట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానికులకే ఇండ్లను కేటాయించాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు స్థానిక ప్రజలతో కలిసి నాడు పోరాటం చేసినందుకు శ్రీరాములుతో పాటు బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు మహేశ్వరం మండల కేంద్రంలోని జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు పేషీ కోసమై జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి నాయకులతో కలిసి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల వల్ల నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతున్నామని...భారతీయ జనతా పార్టీ నాయకులకు కేసులు కొత్త కావు అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని...ఆ పోరాట కారణంగానే ఇటీవల స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హయాంలో శంకుస్థాపన చేశారని నేటికీ ఆ పనులు పూర్తి కాలేదని తెలియజేశారు. సీనియర్ అడ్వకేట్ అశోక్ , బిజెపి నాయకులు మాధవ్, యాదయ్య గౌడ్, మండల్ ఈశ్వర్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాదారం రమేష్ గౌడ్, రామకృష్ణ, యాదయ్య, మంత్రి కరుణాకర్, ప్రభాకర్ రెడ్డి, ముయ్యడా శివకుమార్ పేషీకి హాజరు కావడం జరిగింది.

# పండుగకైనా జీతాలివ్వండి మహాప్రభో..!

- **ఇబ్బందుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు..**
- **మూడు నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతం**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ )** :బతుకమ్మ, దసరా పండుగలకైనా జీతాలివ్వండి మహాప్రభో.. అంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్, అర్బన్, చందుర్తి, బోయినిపల్లి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది ప్రభుత్వాన్ని వేడుకున్నారు. గురువారం ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశాన్ని బహిష్కరి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత మూడు నెలలుగా జీతాలు అందక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "పండగ రోజున కూడా జీతం లేక జీవనం గడవడం లేదు. కుటుంబాలతో పండగ జరుపు కోలేకపో తున్నాం అని వాపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశాలకు హాజరయ్యే పరిస్థితి లేదని, అందుకే గురువారం సమావేశాన్ని బహిష్కరించాల్సి వచ్చింది" అని అసిస్టెంట్లు స్పష్టం చేశారు. తమ సమస్యలను డిఆర్ డి ఓ దృష్టికి తీసుకెళ్లుతూ, తక్షణమే పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# డాక్టర్ ఉస్కిల్ల వెంకట్ రాములు ను సన్మానించిన మందకృష్ణ మాదిగ



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 25 :** మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వచ్చిన ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గురువారం దేవరకద్ర కు చెందిన మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములను మందకృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు. వెంకట్ రాములు చేసే సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆయన శాలువా కప్పి వెంకట్ రాములు ను సన్మానించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఏఎంసి చైర్మన్



**నేటి సాక్షి ప్రతినిధి,రుద్రంగి : ( కోక్కుల వంశీ )** :రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి గురువారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్న కూన గంగాధర్ గత 10 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు రొండి రాజు,కాచ్చకాయల ఎల్లన్న, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశక్తి పీఠంలో శ్రీభువనేశ్వరి దేవి అలంకరణలో మరకత కాళీ దేవి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో గురువారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్స వములు, నాల్గవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి. శ్రీ భువనేశ్వరి దేవి కి విశేష పంచామృత అభిషేకం, హెూమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ భువనేశ్వరి దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు

# మహేశ్వరం ఏఈ చక్రపాణిని సన్మానించిన దత్తు నాయక్

**మహేశ్వరం ప్రగతి నగర్ కాలనికి ట్రాన్స్ఫారం మంజూరు చేసినందుకు మహేశ్వరం ఏ ఈ చక్రపానికి ఘనంగా సన్మానించిన కాలనీవాసులు**




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నాయకులు దత్తు నాయక్ మాట్లాడుతూ...కరెంట్ లోవల్టేజ్ సమస్యతో మహేశ్వరం ప్రగతి నగర్ కాలనీ కి ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఏఈ చక్రపాణి కి సన్మానం చేస్తున్న కాలనీవాసులు. మహేశ్వరం మండల కేంద్రం లో ప్రగతి నగర్ కాలనీ లో చాలా కాలంగా కరెంటు లోవోల్టేజ్ తో బోర్ మోటర్లు, ఇంటికి సరిపడా కరెంటు లేకపోవడం వలన అనేక తీవ్రమైన ఇబ్బందికి గురి కావడం జరిగింది. తీవ్రమైన మానసిక ఇబ్బంది పడుతున్న ప్రగతి నగర్ కాలనీవాసుల వారికి ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఏఈ చక్రపాణికి ధన్యవాదములు తెలియజేస్తూ సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ ట్రాన్స్ఫారం రావడానికి సహకరించిన గ్రామ పెద్దలు మాజీ సర్పంచి కర్రోల ప్రియాంక రాజేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బీ దత్తు నాయక్ , సీతారామ సీతారాం నాయక్, రవీందర్ రెడ్డి, సురేష్, శేఖర్ లక్ష్మణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అన్నపూర్ణాదేవిగా బోయకొండ గంగమ్మ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు అన్నపూ ర్ణాదేవిగా అవతరించారు భక్తులను అలరించారు ఉదయాన్నే ఆలయంలో వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి అన్నపూర్ణాదేవిగా అలంకరించారు అనంతరం యోగసాలలో పలు హెూమాలు నిర్వహించారు అన్నపూ ర్ణాదేవి అలంకరణకు తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ పుంగనూరు చెందిన శివకుమార్ ధనలక్ష్మి బోయకొండకు చెందిన ప్రసాద్ నాయుడు పూజిత బి.కొత్తకోటకు చెందిన సాయి నిరంజన్ సకల శ్రీకాంత్ శ్రీదేవి చిక్కబల్లాపూర్ నారాయణస్వామి లక్ష్మీదేవి అమ్మ బెంగళూరు రామోజీ గౌడ మంజులలో ఉభయదారులుగా వ్యవహరించారు ఉభయ దారులతో హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు వారికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ తీర్థ ప్రసాదాలు అందించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

# కాత్యాయినిగా అవతరించిన వైష్ణవి మాత



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రుల్లో నాలుగవ రోజు కాత్యాయనీ దేవి అలంకారంలో దర్శనమిచ్చినారు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించారు అమ్మవారి సన్నిధిలో లలితా సహస్రనామం పారాయణం జరిగింది మదనపల్లి, పుంగనూరు, చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈరోజు ఉబేదారులుగా పుంగనూరుకు చెందిన బాలాజీ రావు ధర్మపత్ని అనసూయ, నాగరాజ్ శెట్టి ధర్మపత్ని లలిత సత్యనారాయణ శెట్టి ధనలక్ష్మిగా వ్యవహరించారు ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# శ్రీ శ్రీ శ్రీ దుర్గామాతను దర్శించుకున్న పేట జిల్లా ఎస్పీ

- శ్రీ శ్రీ శ్రీ దుర్గామాతను దర్శించుకున్న పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 25 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మడి కాలనీలోని ఎస్ ఎస్ కె సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాన్ని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో జిల్లాలో శాంతి సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, శాంతియుతంగా ఉండాలని, దేవి నవరాత్రి ఉత్సవాలను జిల్లాలో ప్రజలంతా వైభవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పి గారు కోరారు. దుర్గామాత దగ్గర భక్తులకు అన్నదానం చేయడం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే దుర్గామాత మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ నుండి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు నామాజీ, సమాజ్ కాలనీ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.



# అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :**చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి తల్లి చింతపంటి మల్లవ్వ మరణించిగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నర్సింగపూర్ లో చింతపంటి మల్లవ్వ బౌతికాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారి అంతిమ యాత్రలో కాంగ్రెస్ నాయకులతో పాల్గొన్నారు.

# గ్రూపుల్లో వారిగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**బిజెపి బీఆర్ఎస్ పార్టీ నుండి రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వైన్యం**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడ గ్రామంలో... బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీ నుండి గత వారం రోజుల నుండి ఒక్కొక్కరిగా మొదలుకొని గ్రూపులు వారిగా తయారై... పూర్తిగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం చర్చనీయాంశంగా మారింది... అసలు గ్రామంలో ఏం జరుగుతుంది... నాయకులకు కార్యకర్తలకు.. పార్టీలలో తగిన గౌరవం దక్కకపోవడంతో.. పార్టీలు వీడి కాంగ్రెస్ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరడం మొదలుపెట్టారు కాంగ్రెస్ అధ్యక్షుడు బండ వేణుగోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ సలీం, యూత్ అధ్యక్షుడు బండ మహేందర్, బండ రాజు, బండ కృష్ణయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలోకి వేల్పురి లక్ష్మయ్య వేల్పూరి శ్రీశైలం బండ రాము ఆదర్ల ప్రేమ్ కుమార్ వేల్పురి శివ మరియు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..

**ఇంటూరి భద్రమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..**



**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 25:** కూసుమంచి మండలం గోపాలరావుపేటలో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

# ఆరోగ్య కరమైన జీవన శైలిపై అవగాహన సదస్సు



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) సెప్టెంబర్ 25 :** పోషణ మాసం లో భాగంగా మున్సిపాలిటీ లోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం ఆరోగ్యకరమైన జీవన శైలి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శారీరక వ్యాయామం, సరైన నిద్ర, ఒత్తిడి తగ్గించే పద్ధతులు గురించి తగు ఉదాహరణలతో వివరించారు. ఊబకాయం నివారణకు జీవన శైలి మార్పులు ఎందుకు ముఖ్యమో అవగాహన కల్పించారు. అధిక చక్కెర, కొవ్వు, ఫాస్ట్ ఫుడ్ వల్ల కలిగే కలిగే నష్టాలను తెలియజేస్తూ స్థానికంగా లభ్యమయ్యే పండ్లు, కూరగాయలు, మిల్లెట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను వివరించారు. పిల్లలు, మహిళలు, పెద్దలకు సాధారణ వ్యాయామాలు, ఆటలు చూపించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక చలనం అవసరమని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ స్థాయిలో ఒబేసిటీ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు (ఇంట్లో ఆరోగ్యకరమైన వంట, స్క్రీన్ టైం తగ్గించడం, తల్లిదండ్రుల ఆదర్శం చూపడం). తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ విజయ, అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, అంగన్వాడీ టీచర్స్ శాంత, కృష్ణవేణి, జ్యోతి, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జీ జయంతి

- సరళమైన జీవనం, ఉన్నత ఆలోచన, దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్
- బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్

**నేటి సాక్షి:పాములపాడు 25 :** పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ నిరాడంబర జీవనం, ఉన్నత ఆలోచన మరియు దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అని మండల అధ్యక్షులు రాయపాటి మురళిమోహన్ అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవన్ గారు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభివృద్ధి మధు సూచనల మేరకు మండల కేంద్రమైన పాములపాడు లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, శ్రీ వివేకానంద హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు చల్లా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జి ఒక తెలివైన విద్యార్థి, ప్రముఖ నిర్వాహకుడు, రచయిత, పాత్రికేయుడు, ఆలోచనాపరుడు, తత్వవేత్త, నిజమైన జాతీయవాది మరియు మానవతావాది. ఆయన 1937లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%)లో చేరి, తరువాత ప్రచారక్ అయ్యారు. ఆయనకు భారతీయ జనసంఘ్ ప్రధాన కార్యదర్శి బాధ్యత అప్పగించబడింది, ఈ పదవి 1951 నుండి 1967 వరకు ఆయన నిర్వహించారు. ఆయన డిసెంబర్ 29, 1967న జనసంఘ్ అధ్యక్షుడయ్యారు. పాలక పార్టీకి రాజకీయ ప్రత్యామ్నాయం ఏర్పడింది. జనసంఘ్ సంయుక్త విధాయక్ దళ్ (%ూఎణ%) ప్రభుత్వంలో కూడా చేరింది. మండల బిజెపి అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఆయన జీవిత దృక్పథం స్వామి వివేకానంద మరియు మహాత్మా గాంధీల దృక్పథంతో ముడిపడి ఉంది. పెట్టుబడిదారీ విధానం లేదా సోషలిజం - దాని స్వంత అంతర్గత లోపాలను కలిగి ఉంది - బదులుగా, భారతదేశాన్ని బలంగా, ఉత్సాహంగా మరియు స్వావలంబనగా మార్చడానికి మన సాంస్కృతిక, నాగరికత, జాతీయవాద విలువలు మరియు నీతి ఆధారంగా స్వదేశీ ఆర్థిక విధానాలను అవలంబించాల్సిన అవసరాన్ని దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జీ నొక్కి చెప్పారు. దీనిని ఏకాత్మ మానవవాదం అంటారు. ఇది పెట్టుబడిదారీ విధానం కాదు లేదా సోషలిజం కాదు. ఇది భారతీయ ఆర్థిక నమూనాకు సరిపోతుంది. భారతదేశం కోసం విలువ ఆధారిత వ్యవస్థ అవసరమని ఆయన భావించారు, అది అందరినీ తీసుకువెళుతుంది."దేశం ముందు" అనే సూత్రానికి కట్టుబడి, దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ నిజాయితీ, సమ్మిళితత్వం మరియు ఎవరినీ సంతృప్తి పరచకుండా రాజకీయాలను ప్రచారం చేసి ఆచరించారు. ఆయనకు రాజకీయాలు ప్రజలకు సేవ చేయడానికి ఒక మార్గం. రాజకీయ నాయకులు అధికారం, పదవులు మరియు డబ్బు కోసం ఆరాటపడకూడదని మరియు భావజాలం, స్వచ్ఛమైన జీవితానికి కట్టుబడి ఉండాలని మరియు 'జనతా జనార్దన'కు సాధ్యమైనంత ఉత్తమంగా సేవ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దార్శనికతతో, వేలాది మంది రాజకీయాల్లో చేరడానికి ఆయన ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లింగాల ఆర్ గోపాలకృష్ణయ్య, బీసీ జాతీయ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగలింగమయ్య మరియు బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# గుడి కో జమ్మిచెట్టు" కార్యక్రమంలో పాల్గొన్న సబితా

- గుడి కో జమ్మిచెట్టు" కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో... రావిరాల,జనాయగూడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా "గుడికో జమ్మిచెట్టు" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గుడి ఆవరణలో జమ్మి చెట్టు మొక్కను నాటిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి..ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మాజీ ఎంపీ సంతోష్ ప్రారంభించిన గుడికో జమ్మి చెట్టు ఇది ఒక మంచి కార్యక్రమం అని, దసరా రోజు పూజ చేసి జమ్మి ఆకులు పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం మన ఆచారమని, ఈ సాంప్రదాయాన్ని మనం ముందు తరాలకు అందించడంలో భాగమే గుడికో జమ్మి చెట్టు నాటడం అన్నారు, ఈ కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
26 సెప్టెంబర్2025


# ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

- ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాలు ఉధృతం..
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్..
- మల్లేపల్లి గ్రామం నుండి కూసుమంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర



**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 25 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటాలు నిర్వహించేదే ఎర్రజెండా అని, ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మల్లేపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు చీర్ల మ-ంత్తయ్య పార్టీ జెండాను ఊపి పాదయాత్ర ప్రారంభించారు. గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర 9 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాముకి వినతిపత్రం అందజేశారు. చీర్ల రాధాకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మల్లేపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ విషయంలో రాజకీయాలు చేస్తున్నారని, గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ అర్హత లిస్టు 16 మందికి స్వయాన కలెక్టర్ ఆర్డర్లు ఇచ్చినా కూడా గ్రామంలో రాజకీయాలు చేసి వారికి నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారని, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హత కలిగిన వారికి ఇవ్వాలని, అలా కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండా కడితేనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని ,ఈ పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. రైతులకు యూరియాను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రైతులకు సరిపడ యూరియా ను అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లేపల్లి గ్రామ ప్రజలు స్ఫూర్తిదాయకమైన పాదయాత్ర నిర్వహించారని, మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గ్రామాల నుండి పాదయాత్రలు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి మాట్లాడుతూ... గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని, సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని, అలానే రాత్రి వేళల్లో వీధిలైట్లు వెల్లడం లేదని ఇలా ఎన్నో సమస్యల గ్రామంలో నెలకొని ఉన్నాయని ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, బిక్కసాని గంగాధర్, యడవల్లి రమణారెడ్డి, కర్ణబాబు, మాజీ సర్పంచ్ భానోత్ భారతి, కెపిఎస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మధు, సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపి వెకన్న, జవ్వాజి శీను, చిట్టూరి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంగళరావు, ఎస్ కే బాబు, సిపిఎం మల్లెపల్లి గ్రామ శాఖ సభ్యులు మాదాల చిన్న వెంకటేశ్వర్లు కాస్తాల వీరబాబు పొట్ట పెంజర ప్రసాద్, కోటమ్మ, ప్రతాప్, వెంకటేశ్వర్లు, కోటయ్య ఉపేందర్ చిన్న ముత్యాలు, మాధవరావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మడికట్టు గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం



- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మడికట్టు గ్రామం లో పర్యటన

**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల నియోజకవర్గలో ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం మడికట్టు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్శనలో భాగంగా గ్రామంలో నిర్మించబోయే సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు, వీధి లైట్ల ఏర్పాటు కోసం రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య

**ప్రజలతో ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ**

%"గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. మౌలిక వసతులు బలోపేతం చేయడమే మా కర్తవ్యం. మడికట్టు గ్రామానికి సిసి రోడ్లు, వీధి దీపాలు అందించటం ద్వారా ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాల్ రెడ్డి నరేష్ అధికారులు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ చిన్నలు , పాల్గొన్నారు.

# గంజా గుట్టు రట్టు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్



**జిల్లా ఎస్పీశ్రీ కె. నారాయణ రెడ్డి**

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా, టీమ్ అధికారులు తాండూరు పట్టణంలో గంజాయి రవాణా జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో తనికీలు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాకు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి ని పట్టుకోవడం జరిగింది. ఈ తనికిల్లోభాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కలబుర్గి జిల్లా, సేడ%శీ% పట్టణానికి చెందిన 29 సంవత్సరాల వ్యక్తి ఖాసిమ్ పటేల్ అలియాస్ ఖాసిమ్ %ం/శీ% హస్సన్ పటేల్, కర్ణాటక నుండి రైలు ద్వారా తాండూర్ కి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడటం జరిగింది. పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1100 గ్రాములు డ్రై గంజాయిని పోలీసులు స్వాదినం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన నిందితున్ని, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి విచారణ నిమిత్తం తాండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు తాండూర్ పోలీసు స్టేషన్ లో ఎన్ డి పి ఎస్ చట్టం సెక్షన్ 42(2) ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిదంగా గంజాయి పెంపకం, రవాణా,అమ్మకం లాంటి చర్యలకు సంబందించిన సమాచారం తెలిస్తే సమీప పోలీసు స్టేషన్ లో తెలపాలని జిల్లా ఎస్ పి సూచించారు. ఈ గంజాయి ఎక్కడ తయారు అవుతుంది, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటువంటి చట్ట వ్యతిరేఖ మాదక ద్రవ్యాల రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీశ్రీ కె. నారాయణ రెడ్డి, తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిచడం జరిగింది.

# ఆర్థిక సహాయం

**రవీంద్ర నాయక్ కు 5వేలు ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ తెలుగు సమాజం , డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు**



**నేటి సాక్షి:పాములపాడు 25 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవీంద్ర నాయక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలుపడం జరిగింది. అనంతరం గాయపడిన రవీంద్ర నాయక్ కు అంతర్జాతీయ సమాజ సేవకుడు & సింగపూర్ డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఏమి కాదు త్వరగా నయం అవుతుంది, ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని అంతర్జాతీయ సమాజం సేవకుడు & సింగపూర్ డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె. సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ- శివకుమార్, జీ.సుబ్బరావు, బొమ్మ. రాజేష్, బోనపల్లె. వినయ్, డీలర్-మధు గౌడ్, దారా. జీవన్న, దారా. ప్రసన్న, వేమారెడ్డి, బోనపల్లె. సురేష్, చిన్నస్వామి ఆచారి, ముద్దపాటి. ప్రసాద్, బోనాల. భాస్కర్, మొగిలి శ్రీను, దారా. కిరణ్, చంద్ర, రామచంద్రుడు, పెద్ద రాజయ్య, స్వాములు, నెత్తికొప్పుల. జయన్న, జంబి. శ్రీను, సుంకేసుల. వెంకటరమణ, ఏడిండ్ల. ప్రవీణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :**మండలంలోని సూరావారిపల్లి ఏకవీర సేవా ఫౌండేషన్ గోసంరక్షణశాలలో నాల్గో రోజు దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు గురువారం అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. వేదమాతగా ప్రసిద్ధి చెందిన అమ్మవారు జ్ఞానప్ర కాశాన్ని ప్రసరించి భక్తుల హృదయాలను పవిత్రం చేశారు. ఈ గోసంరక్షణశాలలో ఆలయం కార్యని ర్వాహకులు ప్రత్యేకతలతో వేదాల మూలం, జ్ఞాన ప్రదాయిని అయిన గాయత్రి దేవిని ఆరాధించారు. ఆలయ ప్రాంగణం అంతా గాయత్రి మంత్ర ధ్వనులతో మారుమ్రోగింది. ధూని పూజ- గోపూజ - హారతి - భజనలు విశేషంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాల్లో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు ఆలయ కమిటీ వచ్చిన భక్తులకుఅన్నప్రసాదం పంపిణీ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 25:** కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 92 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సుమారుగా 29లక్షల 73,000/- విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి , యడవల్లి ముత్తయ్య , జర్పుల శ్రీనివాస్ నాయక్ ,చాట్ల పరశు రాం తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# మద్యం షాపుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు..!

- జిల్లాలో మొత్తం 48 దుకాణాలు..
- గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు..
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

**నేటి సాక్షి ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల, ( కోక్కుల వంశీ ) :** జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను గురువారం కలెక్టర్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రాను తీశారు. ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు. 14, 28, 34, 40, 43 గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు 02,15,17,18,



33,36,38,46,48 రేపటి నుంచి. ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు రిజర్వేషన్ ఖరారు



- నూతన మద్యం పాలసీ 2025 - 27 గాను 17 మద్యం దుకాణాలకు రిజర్వేషన్ కేటాయించడం.
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లా లో నూతనమద్యం ఫాలసి 20 25 -27 సంవత్సరానికి గాను 59 మద్యం దుకాణాలకు సంబంధించి 17 మద్యం దుకాణాలను రిజర్వేషన్ క్రింద కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారము విడియో కాన్ఫరెన్సు హాలు నందు అబ్కారి శాఖ అధ్వర్యంలో చేపట్టిన వికారాబాద్ జిల్లాలో నూతన మద్యం దుకాణాల కేటాయింపు లో ఎస్సి క్యాటగిరి కి 9 , ఎస్ టి క్యాటగిరి కి 2 , గౌడ కులాలకు 6 కేటాయించడము జరిగింది. మిగతా 42 మద్యం దుకాణాలకు ఓపన్ క్యాటగిరి క్రిందకు వస్తాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మూడు లక్షల రూపాయలు (నాన్ రిపెండబుల్ అమౌంట్ ) డి డి చలాన్ ద్వార దరకాస్తు చేయవచ్చు నని తెలిపారు. ఈ నెల 26నుండి అక్టోబర్ 18 వరకు అప్లికేషన్లు స్వీకరించ బడునని తెలిపారు. లాటరి ఎంపిక తేది: 23-10 -2025 జిల్లా కాల్లెక్ట్రేట్ కార్యాలయంలో నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,సుపరింతెన్డేంట్ విజయ బాస్కర్ , డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, బి సి వెల్ఫేర్ మాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నేటి సాక్షి( భూమయ్య)మెదక్ జిల్లా, కొల్చారం :** గురువారం కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమస్యలు,, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏడాదికాలంగా పంచాయతీ కార్యదర్శులకు నిధులు రాకున్నా అప్పులు చేసి ఇంట్లో బంగారాన్ని కుదువ పెట్టి గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. మండలంలో ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ జనాభా కు అనుగుణంగా రూ. 2 నుండి రూ.5 లక్షల వరకు అప్పులు చేశారన్ లేదు, రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు



సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని, ఎంఈఓ సత్యనారాయణరావు ను ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరి రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామపంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని, ఎంఈఓ సత్యనారాయణరావు ను ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరించేలా చర్య తీసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసచారికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్ , ఎంపీ ఓ కృష్ణవేణి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులను నియంత్రించడమే ముఖ్య ఉద్దేశం

- ప్రజల భద్రతను పెంపొందించడం, అసాంఘిక శక్తులను నియంత్రించడమే
- కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం -
- వికారాబాద్ సబ్ డివిజన్ డీస్పీ, ఎన్. శ్రీనివాస్ రెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ సబ్ డివిజన్ డీస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో కలిసి "కమ్యూనిటీ కాంటాక్ట్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్లో 1 డీస్పీ, 2 సి ఐ లు, 9మంది ఎస్ ఐ లు, 6 గురు ఏ ఎస్ ఐ లు/హెచ్ సి లు 45 మంది కానిస్టేబుల్స్ సహా మొత్తం 63 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాలనీలో ఉన్న అనుమానాస్పద వ్యక్తులు, వారి ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని, సరిఅయిన పత్రాలు లేని వాహనాలను పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలలో భాగంగా, సరైన పత్రాలు లేని పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు కలిగిన 41 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 1 నాలుగు చక్రాల వాహనంతో సహా మొత్తం 44 వాహనాలను అదుపులోకి తీసుకొని సిజ్ చేయడం జరిగింది. అనంతరం డీస్పీ స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, యువతను డ్రగ్స్కు దూరంగా ఉంచాల్సిన



ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, అలాగే ఈ-చలాన్ల సత్వర పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను నిర్మూలించడానికి,అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు కట్టుబడి ఉన్నామని, కాలనీ వాసులు భయం లేకుండా జీవించాలని,ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, కొత్తవారు కనిపిస్తున్నా, లేదా ఏదైనా అనుమానాస్పద వస్తువులు గమనించినా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించడం సాధ్యమవుతుందని, యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తు కోసం చదువుపై ఉపాధిపై దృష్టి పెట్టాలని,ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల జరుగుతున్న సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలని, సైబర్ ఫ్రాడ్స్ జరిగితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాలనీ డీస్పీ సూచించారు. ప్రజలు సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతోనే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని, కావున ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని డీస్పీ తెలియజేయడం జరిగింది.

# దమగ్నాపూర్ లో గ్రంథాలయాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ లో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తో పాటు జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లలిత దేవి అలంకరణలో దుర్గామాత



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం దుర్గామాత లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయం అర్చకుడు తరిమల హరి శంకర శర్మ ఆధ్వర్యంలో దుర్గామాతకు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పనపల్లి నర్సవ్వ మరణం బాధాకరం



**నేడు సాక్షి తొగుట సెప్టెంబర్ 25 :** మండలంలోని రాంపూర్ కు చెందిన అప్పనపల్లి నర్సవ్వ మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. రాంపూర్ లో నర్సవ్వ భర్త రాములు కుమారుడు వెంకటేష్ లను పరామర్శించి మనోధైర్యం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిడి బిక్షపతి, నాయకులు భాస్కర్ సేటు, పిట్ల వెంకటేష్, లచ్చయ్య, శ్రీకాంత్, జహంగీర్, రాంబాబు తదితరులు ఉన్నారు

# జో అచ్యుతానంద.. జోజో ముకుంద...



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామంలో గురువారం యూత్ కాంగ్రెస్ నాయకుడు శేఖర్ కుమారుడి డోలారోహణ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుడ్ని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
26 సెప్టెంబర్2025


# గంగపుత్రుల సమస్యలు పరిష్కరించండి

- తుక్కుగూడ కమిషనర్ కి వినతి పత్రం
- రావిరాల పెద్ద చెరువులో.. గుర్రపు టేకు ఆకులు చాలా పెరిగిపోయి ఉన్నాయి.. పాశం నరసింహారావు
- వేటకు వెళ్లే మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహ రావు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల గ్రామంలో.... ఉన్నటువంటి సమస్యలపై రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ.. పెద్ద చెరువు లో గుర్రపు టేకు ఆకు చాలా పెద్ద ఎత్తున ఉండడంతో.. రాత్రి వేళల్లో మూడు గంటల సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేస్తూ.. వెంటనే రావిరాల పెద్ద చెరువులో గుర్రపు టేకు ఆకు చాలా పెద్ద ఎత్తున ఉన్నందున వెంటనే వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తుక్కుగూడ

మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు

# నేడు టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు

- మహాసభల జయప్రదంకై జర్నలిస్టులు భారీగా తరలిరావాలి
- రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న



**నేటి సాక్షి శివకుమార్:** నేడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు శుభం గార్డెన్ లో జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్లూజేఎఫ్)రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలకు జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులంతా భారీగా తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని రాజేంద్రనగర్‌ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న పిలుపునిచ్చారు. గురువారం ఆయన రాజేంద్రనగర్ లో మాట్లాడుతూ.... జిల్లాలో ఫెడరేషన్ 3వ మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించబోతు న్నామని తెలిపారు. మహాసభలకు జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి సుమారుగా 500 మంది జర్నలిస్టులు హాజరవు తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు, జర్నలిస్టులకు గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా , అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్లు,ఇండ్ల పట్టాలు, పెన్షన్లు తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కై జర్నలిస్టులంతా మహాసభలకు తరలివచ్చి జర్నలిస్టుల సత్తా ఏంటో, జర్నలిస్టుల ఐక్యతను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు,పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా టీ డబ్ల్యూ జే ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ మహాసభల విజయవంతం చేసేందుకు టి డబ్ల్యూ జేఎఫ్ సభ్యులు , ఆసక్తి ఉన్న జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఇలిటం బుచ్చన్న కోరారు.

# కాంగ్రెస్ పాలనలో గిరిజనులపై దాడులు పెరిగిపోయాయి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రనాయక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో కొత్తపేట సాయి సిద్దు అనే గిరిజన యువకుడిని ఇంటి నుండి పోలీసులు తీసుకెళ్లి స్టేషన్ లో దారుణంగా కొట్టడం చట్టరీత్యా నేరమని, ఆయన చేసిన తప్పులు ఏమైనా ఉంటే కేసు పెట్టి రిమాండ్ పంపాలని కొట్టడం నేరమని దీనికి పాలక ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 రోజుల క్రితం యూరియా లారీ పక్కదోవ పట్టించే విషయంలో గిరిజన నాగు నాయక్ పోలీస్ ను రాజకీయ కోణంగా చిత్రీకరించి, గిరిజన మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం, అదేవిధంగా అడవిదేవులపల్లి మండలంలో యూరియా కోసం పాతులోతు దస్లి అనే గిరిజన మహిళ లైన్లో నిలబడి తోపులాటలో స్పృహతప్పి పడిపోయి మరణించడం చాలా బాధాకరమైన విషయం అని, దీనికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని వారన్నారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులను, వారి ఆధీనంలో పెట్టుకుని వారికి ఇష్టం వచ్చిన వారిని మాత్రమే పనిచేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు హుకుం జారీ చేస్తున్నారని, దీనివలన ఈ ప్రాంత సామాన్య గిరిజన ప్రజానికం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ మరియు ఇతర అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధుల వత్తడుల మేరకు తట్టుకోలేక సామాన్య ప్రజలకు ఇబ్బంది పెట్టే పరిస్థితులు కనబడతా ఉంది. అధికార యంత్రాంగం ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ, పనిచేయడం సరికాదని వారు హెచ్చరించారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులు అధికారులను నీతి నిజాయితీగా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేటట్లుగా పనులు చేయాలని వారు తెలియజేయాలని, పని చేయని అధికారులపై యాక్షన్ తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేసేటట్లుగా చేయాలని తెలిపారు. చేయని యెడల గత ప్రభుత్వం అవలంబించిన విధానమే ఈ ప్రభుత్వం అవలంబిస్తే, గత



ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని పడుతుందని భవిష్యత్తులో ఇలాగే గిరిజన ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే, జరగబోయే ప్రజా తిరుగుబాటుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని, గిరిజన సంఘం తీవ్రంగా హెచ్చరిస్తున్నాం అని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వైభవో పేతం.. శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోతవం

- చిన్న శేష వాహనం, హంస వాహనంలపై శ్రీహరి విహారం
- భక్తులను ఆకట్టుకున్న కళాకారులు, కేరళ వాయిద్యాలు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :తిరుపతి రూరల్ :** తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్స వాల్లో రెండవ రోజైన గురువారం ఉదయం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి చిన్న శేష వాహనంపై శ్రీకృష్ణుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకార భూషితుడైన స్వామి వారు చిన్న శేషునిపై కొలువుదీరి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులను అలంరించారు. చిన్న శేష వాహన సేవ లో తరించిన భక్తుల గోవింద నామ స్మరణలతో గ్రామం పులకించింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలతో పాటు చెవిరెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, చెవిరెడ్డి మంజుల దంపతులు వాహన సేవల్లో పాల్గొని విజయవంతం చేశారు.

### హంసవాహనంపై సరస్వతీ అలంకరణలో

కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి హంస వాహనంపై స్వామివారు సరస్వతీ దేవిగా భక్తులను కటాక్షించారు. ఆలయంతో పాటు పరిసరాలన్నీ కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామి వారు హంస వాహనంపై విహరిస్తూ భక్తులకు నేత్రానందం కలిగించారు. చెవిరెడ్డి కుమారులైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలు వాహనం మోసి తమ భక్తిని చాటుకున్నారు. గోవింద మాల ధరించిన ఆ ఇద్దరు యువతతో పాటు గోవింద నామస్మరణలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ దేవతామూర్తుల వేషధారణలో



కళాకారులు ఆకట్టుకున్నారు. అంతకు ముందు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి ఊంజల మండపంలో నిర్వహించిన ఊంజల సేవను భక్తులు వీక్షించి భక్తి సాగరంలో మైమరిచారు.

### ఆకట్టుకున్న కళా బృందాలు

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కళా బృందాలు, భజన బృందాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిన్నశేష, హంస వాహన సేవలో పాల్గొన్న భక్తులు స్వామిని దర్శించడంతో పాటు వాహనం ముందు వెళుతున్న కళాకారులు, భజన బృందాలను కళ్లారా వీక్షించి భక్తి సాగరంలో మునిగారు. కోలాటాలు, చెక్కభజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### భక్తితో సారె సమర్పణ

శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వచ్ఛందంగా భక్తులు తీసుకువచ్చే సారెకు ఆలయం తరపున ధర్మకర్తల మండలి సభ్యులు, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. గ్రామ శివార్ల నుంచి సారె తీసుకు వచ్చిన భక్తులను మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి ఆలయం వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం దగ్గరుండి అందరికీ దర్శనం చేయించి అల్పాహారం పంపిణీ చేసి తరువాత హంస వాహన సేవలో భాగస్వామ్యం చేశారు. గురువారం ఉదయం చిన్నశేష వాహనంకు తిరుమలనగర్, న్యూ మంగళం, మంగళం క్వార్టర్స్, రణధీర పురం, సప్తగిరి కాలనీ, పద్మావతీపురం, శ్రీనివాసపురం, ఓటేరు, తణపల్లి, కుంట్ర పాకం పంచాయతీల నుంచి సారె తీసుకువచ్చి స్వామికి సమర్పించారు. అలాగే సాయంత్రం హంస వాహన సేవకు పాకాల మండలం పరిధిలోని నేంద్రగుంట, గాదంకి, ఆదెనపల్లి, కె.వడ్డేపల్లి, లింగనపల్లి, పాకాల, సామిరెడ్డిపల్లి, పంటపల్లి, చెన్నుగారిపల్లి, పెద్దబైనపల్లి గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి సారెను సమర్పించారు

# ఘనంగా పండిట్ దీన్‌దయాళ్, ఉపాధ్యాయ జయంతి



**నేటి సాక్షి (జిన్నారం) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పండిట్ దీన్‌దయాళ్, ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా, బిజెపి బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి అభియాన్ గ్రామస్థాయి మాస్టర్ శిక్షణ

### కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల పంచాయతీ అధికారి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దేశవ్యాప్తంగా 20 లక్షల మంది గిరిజన యువతను నాయకత్వ లక్షణాలు పెంపొందించే ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో 19 గిరిజన తండాలను ఎంపిక చేశారు. అట్టి గ్రామాలకు గ్రామస్థాయి మాస్టారు ట్రైనర్స్ గా ఎంపిక చేయబడిన పంచాయతీ సెక్రటరీలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లకు, ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పంచాయతీ అధికారి మాట్లాడుతూ, ఆది కర్మయోగి అభియాన్ మారుమూల గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి, నాయకత్వ వికాసానికి, ప్రజల్లో ప్రభుత్వ సేవలపై నమ్మకాన్ని పెంచడానికి కీలకంగా నిలుస్తుందని దేశ స్థాయిలో ఇదే అతిపెద్ద గిరిజన నాయకత్వ అభియాన్‌గా గుర్తింపు పొందిన ఈ కార్యక్రమం అని, 20 లక్షల గిరిజన మార్పు నాయకులను తీర్చిదిద్దడంలో విశేషమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మరియు బ్లాక్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సొసైటీ చైర్మన్ షహాబుద్దీన్ కు ఘనంగా సన్మానం

### చేసిన సింగపూర్ తెలుగు సమాజం, డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు



**నేటి సాక్షి:పాములపాడు 25 :** ఆత్మకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ షహబుద్దీన్ ని పాములపాడు మండలంలోని, వేంపేట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మర్యాదపూర్వకంగ కలిసి, శాలువా కప్పి, పూల బొకే చేతికి అందించి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగపూర్ డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు యువ సైన్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మృతదేహంతో నిరసన



**నేటి సాక్షి,చేర్యాల:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉద్రిత్త వాతావరణం నెలకొంది.గ్ పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాలోజు చెంద్రంకు చెందిన వ్యవసాయ భూమిని అప్పు కింద భాస్కర్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తిరిగి అప్పు చెల్లిస్తా నా భూమి నాకు తిరిగి రిజిస్ట్రేషన్ చేయమని చంద్రం కోరగా భాస్కర్ రెడ్డి చేయనని చెప్పడంతో అలాగే చంద్రం వ్యవసాయ పనులు చేయకుండా ఉండాలని ఈ భూమిలోకి రావద్దు అని అనడంతో మనస్థాపనికి గురైన పోలోజు చంద్రం ఒక్క సారిగా బీపీ పెరగంతో గుండెపోటుకు గురై చనిపోయాడని ఆరోపిస్తూ చంద్రం శవం తో కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శవాన్ని భాస్కర్ రెడ్డి ఇంట్లో వేసి భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేసి,బాధిత కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై నవీన్ చేరుకొని ఆందోళన కారులకు నచ్చచెప్పిన వినకపోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితుల నెలకొన్నాయి. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. చివరకు మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని గ్రామ పెద్దలు పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
18
శుక్రవారం
26 సెప్టెంబర్2025

# ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**రెండు రోజుల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్థానిక తాజ్ హోటల్ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద సాదర వీడ్కోలు లభించింది. తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకి మంత్రి లోకేష్ కి సాధర వీడ్కోలు పలికారు. తుడా పరిధిలోని పలు ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కి అందించారు.

# గంజాయితో పట్టుబడ్డ యువకులు

**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 25:** నిషేధిత గంజాయి తాగడం కోసం ప్రయత్నం చేస్తున్న ఇద్దరు యువకుల నుండి 30గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలో జరిగింది.. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం వాల్యతండా కు చెందిన భానోత్ అరవింద్ , వడిత్యా నవీన్ అనే యువకులు గంజాయి తాగడం కోసం నిర్మానుష్యమైన ప్రాంతంలో తిరుగుతుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా యువకులను పట్టుకుని విచారించగా వారి దగ్గర 30 గ్రాముల గంజాయి దొరికింది.. 30 గ్రాముల గంజాయి,రెండు చరవాణిలు స్వాధీనం చేసుకొన్నారు.. ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# మరికల్ యువకునికి ఘన సన్మానం



**నేటి సాక్షి ,నారాయణపేట, సెప్టెంబర్ 25 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన కురువ దండు ఎల్లప్ప కుమారుడు హర్ష తేజ అని యువకుడు అండర్ 14 క్రికెట్ టీం కు సెలెక్ట్ కావడంతో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్. సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మరికల్ మండల కేంద్రంలో శాల్వాతో మన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్. రాములు, రామకృష్ణారెడ్డి, వి. నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, టైసన్ రాఘవేంద్ర , చెన్నయ్య, గోవర్ధన్, గాజుల మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 25:** తిగుల్ గ్రామానికి చెందిన కుడుదుల లింగం ప్రయివేటు హాస్పిటల్స్ లో చికిత్స పొందారు. వారి ఆర్థిక పరిస్థితుల దృశ్య వారికి మెడికల్ ఖర్చుల నిమ్మిత్తం మాజీ సీఎం కేసీఆర్ ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి బిఆర్ఎస్ పార్టి గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి చొరవతో మంజూరు రూ .105000 మంజూరు కాగా గురువారం కుడుదుల లింగం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల అశోక్, లచ్చిరెడ్డి, శ్రీనివాస్, రాములు లు పాల్గొన్నారు

# గడ్డి మందు తాగి యువకుడు మృతి..

**నేటి సాక్షి పాలేరు సెప్టెంబర్ 25:** మద్యానికి బానిసై మద్యం మత్తులో గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది.. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి కేంద్రానికి చెందిన వేముల సాయి (26). గత కొంత కాలంగా మద్యానికి బానిసైనాడు. ఈ క్రమంలోనే ఈ నెల 11వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఖమ్మం పట్టణంలో ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతి తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# పారిశుద్ధ్య కార్మికులు పస్తులుండాలా.!

- బిఆర్ఎస్ ఉద్యమనేత, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి

**నేటిసాక్షి :జగదేవపూర్ సెప్టెంబర్ 25 :** గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు రాక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని బిఆర్ఎస్ ఉద్యమనేత మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం ఆయన జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా మార్చే కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉండగా మూడు నెలల నుండి పెండింగ్ ఉండడంతో బతుకమ్మ దసరా పండుగకు పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు ఉపాధి కూలీలకు కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుసార్లు అధికారులకు విన్నవించిన బకాయి వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించడం ఏమిటి అని ప్రశ్నించారు. ఉపాధి కూలీలు పనులు చేసి నెలలు గడు-స్తున్నా నేటికీ వారికి వేతనాలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని మండిపడ్డారు. బతుకమ్మ దసరాకు కొత్త బట్టలు తెచ్చుకుందామన్న చేతిలో చెల్లిగా లేక అప్పులు పుట్టక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాగే బతుకమ్మ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. బతుకమ్మ సంబరాలు ప్రారంభమైన బతుకమ్మ చెరువుల కాడ విద్యుత్ లైట్లు పారిశుద్ధ నిర్మూలన చర్యలు చేపట్టకపోవడం విడ్డూరకరమన్నారు. బతుకమ్మ చీరలు ఇస్తామని గొప్పలు చెప్పున్నారు తప్ప ఉత్సవాలు ఏర్పాటై రోజులు గడుస్తున్నా ఇంతవరకు మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలు పెట్టడమే తప్ప హామీలు ఇవ్వడమే తప్ప వాటిని అమలు పరచడంలో వైఫల్యం చెందుతుందని ఆరోపించారు. రానున్న స్థానిక



ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆరోపించారు.

# ఉప-స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ సెప్టెంబర్ 25(రాజు) :**ఎస్.ఆర్. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో, పురావస్తు విభాగం (హైదరాబాద్ సర్కిల్) సహకారంతో, 25 సెప్టెంబర్ 2025న వరంగల్ కోట ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. 50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఉత్సాహ భరితంగా పాల్గొని, ఈ చారిత్రక స్మారక కట్టడాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో తమ కృషిని సమర్పించారు ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. అలాగే పురావస్తు విభాగానికి చెందిన ప్రముఖ అధికారులు హాజరై ఈ వేడుకకు మరింత గౌరవాన్ని చేకూర్చారు:డా. నిహిల్దాస్ ఎన్ – సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. హెచ్.ఆర్. దేశాయి –డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. రోహిణి పాండే అంబేకర్ – అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ కె. కృష్ణ చైతన్య – అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్ పి. కిశోర్ కుమార్ రెడ్డి – అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్ డా. ఈశారపు సాయి కృష్ణ – అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ ఎం. మల్లేశం– కన్జర్వేషన్ అసిస్టెంట్ రాజేశ్వరి జూపల్లి – జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్. ఈ సందర్భానికి ఎస్.ఆర్. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో..ఆర్డినేటర్ డా. కె. రవీందర్ ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల కృషిని అభినందిస్తూ, అధికారులు స్వచ్ఛత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో విద్యార్థులు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు. అలాగే సమాజ అభివృద్ధి, దేశ నిర్మాణంలో విద్యార్థులు నిరంతరం చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. తదనంతరం వాలంటీర్లు క్లీనర్, గ్రీనర్, హెల్దియర్ సొసైటీ కోసం తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి

- చోరీలకు పాల్పడిన నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (రాజు) :** చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని వారిని అరెస్ట్ చేసి నిందితుల నుండి చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వ విద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న కేసులను సమీక్ష జరిపడం తో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ను అడిగి తెలుసుకోవడం తో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన చోరీలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరె-స్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించొద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగ స్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతుల పై వివరాలు అందు బాటులో వుంచాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది రోటేషన్ పద్దతిలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో ఆహ్లాద కరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం వారంలో ఒక రోజు శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి, సురేష్‌కుమార్,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ప్రజా పాలనలో లంబాడీలకు అన్యాయం

- ర్యాలీకి నేడు ఓకే - ర్యాలీకి నాడు లేదు
- లగచర్ల రైతులు ఎఫెక్ట్
- లంబాడీలపై సీఎం రేవంత్ కక్ష కట్టాడు
- స్థానిక ఎమ్మెల్యే లంబాడీలకు వ్యతిరేకం

**నేటి సాక్షి మహబూబాబాద్(బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 25** :మహబూబాబా ద్ జిల్లాలో మరిపెడ మండల కేంద్రంలోలంబాడి హక్కుల ధర్నా అనేది ఎస్టీ జాబితా నుండి లంబాడి (బంజారా) సామాజిక వర్గాన్ని తొలగించాలనే రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని లంబాడి ఐక్యతను చాటుతూ మరిపెడ బంగ్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్ మాజీ ఎంపీ మాలోతు కవిత డి ఎస్ రవిచంద్ర నాయకులు ఆరోపిస్తూ, లంబాడి హక్కుల పోరాట సమితి (లంబాడి హక్కుల పోరాట సమితి) నిర్వహిస్తున్న ఒక నిరసన కార్యక్రమం. ఈ ఆరోపణల నేపథ్యంలో, ధర్నాకు వెళ్తున్న నాయకులను పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో మాజీ మంత్రి డి ఎస్ రెడ్యా నాయక్ కూడా లంబాడి కమ్యూనిటీ హక్కుల కోసం పోరాటానికి మద్దతు ప్రకటించారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి లంబాడి రిజర్వేషన్



పరిరక్షణ సమితి జెఏ సి జిల్లా కన్వీర్ బోడ లక్ష్మణ్ నాయక్ లంబాడి ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక లంబాడీలు చర్చించుకుంటున్నారు